بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 40

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

01 అక్టోబర్ 2020, 13 సఫర్ 1442, హి.ఖ, 01 ఇఖా 1399, హి.శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَنُدۡخِلُھُمۡ جَنّٰتٍ تَجۡرِیۡ مِنۡ تَحۡتِھَا الۡاَنۡھٰرُ خٰلِدِیۡنَ فِیۡھَاۤ اَبَدًا (النساء:58)

" విశ్వసించిన వారికి, సత్కృతులు చేయువారికి మేము తప్పక పంట కాలువలతో కళ కళలాడు స్వర్గముల లోనికి ప్రవేశము కలిగింతుము. వారు వాటిలోనే ఎల్లప్పుడు ఉందురు.

(నిసా: 58)

---

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాల పరిపూర్ణత స్థాయి ఎంత గొప్పదనగా, ఒకవేళ ఒక వృద్ధ మహిళ హుజూర్ (స) చేతిని పట్టుకున్నను హుజూర్ (స) గౌరవంతో లేచి నిలబడి, ఎంతో శ్రద్ధతో ఆ మహిళ ఆవేదనను ఆలకించెదరు. చివరికి ఆ మహిళయే స్వయముగా హుజూర్ (స)ను వదిలి వెళ్ళనంత వరకు హుజూర్ (స) కూడ ఆ మహిళను వదిలి వెళ్ళజాలరు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తేజస్సు మరియు శుభములు:

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కొన్ని లక్షణాలలో ఎంతో వినయ విధేయతతో అద్భుత స్థాయికి చేరుకున్నట్లు మనకు కనిపించిన చోటనే వారు అదే స్థాయిలో పరిశుద్ధ ఆత్మ సహాయంతో సత్కరించబడి, తేజస్సుతో ప్రకాశించబడినట్లు మనకు అర్థమవుతుంది. ఈ విషయాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణాత్మకముగా, సూచనప్రాయముగా మనకు చూపించారు. చివరికి హుజూర్ (స) తేజస్సు మరియు శుభముల పరిధి ఎంత విశృతముగా ఉన్నవనగా, ఆజన్మాంతం వరకు హుజూర్ (స) గారి ఆదర్శములు, ప్రతిచాయలే మనకు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలోనే నేటి కాలంలో కూడ అల్లాహ్ తాలా నుండి అనుగ్రహించ బడుచున్న అనుగ్రహములు, కృపలు కూడ హుజూర్ (స) అనుసరణ మరియు అనుకరణల వలనే లభిస్తున్నాయి. నేను నిజాన్ని తెల్పుచున్నాను. నా అనుభవంతో తెల్పుచున్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణలో మమేకం కానంత వరకు ఏ ఒక్కరికి కూడ నిజమైన సత్కార్యములు చేయు భాగ్యము, దైవానుగ్రహమును పొందు అర్హత, అదే విధముగా ఒక అత్యున్నత పరిశుద్ధ ఆత్మకు లభించునట్టి బహుమతులు, శుభములు, విజ్ఞతలు, వివేకములు, దైవ స్వప్నములు వంటి ప్రత్యేకతలు అనుగ్రహించబడవు. ఇందుకు నిదర్శనముగా అల్లాహ్ తాలాయే స్వయముగా తన పవిత్ర గ్రంథములో ఈ విధముగా తెలియజేయు చున్నాడు:

**ఖుల్ ఇన్ కున్తుం తుహిబ్బూనల్లాహ్ ఫత్తబిఊని యుహ్బిబుకు ముల్లాహు (ఆలే ఇమ్రాన్:32)**

దేవుని ఈ వాగ్దానానికి సజీవ మరియు కార్యదక్షత సాక్షిని నేనే. కావున పవిత్ర ఖుర్ఆన్‌లో దైవ అభిమానులు మరియు దైవ మిత్రుల కొరకు నిర్దేశించబడిన చిహ్నాల మేరకు నన్ను గుర్తించండి. మొత్తానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాల పరిపూర్ణత స్థాయి ఎంత గొప్పదనగా, ఒకవేళ ఒక వృద్ధ మహిళ హుజూర్ (స) చేతిని పట్టుకున్నను హుజూర్ (స) గౌరవంతో లేచి నిలబడి, ఎంతో శ్రద్ధతో ఆ మహిళ ఆవేదనను ఆలకించెదరు. చివరికి ఆ మహిళయే స్వయముగా హుజూర్ (స)ను వదిలి వెళ్ళనంత వరకు హుజూర్ (స) కూడ ఆ మహిళను వదిలి వెళ్ళజాలరు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 188-189, ఖాదియాన్ 2018).

**ఏ ప్రాధాన్యతలో కూడ ఇతరులు మనలను అధిగ మించకూడదని మీరు నిర్ణయించుకోవాలి.**

**వలికుల్లి విజ్హతున్ హువ మువల్లీహా ఫస్తబికుల్ ఖయిరాత్ (బఖ్రహ్: 149)**

ఈ సూక్తిని విశ్లేషిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఈ విధముగా తెల్పినారు:

" ప్రపంచములో ప్రతి వ్యక్తికి ఒక లక్ష్యము ఉంటుంది. కొందరికి రుచికరమైన వంటలు, మరి కొందరికి విలాసవంతమైన జీవితం, కొందరికి వ్యాపారంలో స్థిరపడడం, మరి కొందరికి విలువైన వస్త్రాలను ధరించడం, కొందరికి ఇతరులను గూర్చి చెడుగా మాట్లాడడం, మరి కొందరికి తగువులు, తగాదలు వంటివి లక్ష్యముగా ఉంటాయి. మొత్తానికి ఈ ప్రపంచంలో ఏ ఒక్క వ్యక్తి కూడ ఏదో ఒక లక్ష్యమును ఎంచుకోకుండా జీవిస్తున్నట్లు మనకు కనిపించడు. పేదలలో పేదవాడైనను, మూర్ఖులలో మూర్ఖుడైనను తనకంటూ ఒక లక్ష్యమును ఎంచుకొని జీవిస్తుంటాడు. ఈ క్రమంలోనే కొందరు గొప్పవారిగా కీర్తించబడుటను, మరి కొందరు ఉన్నత చదువులు అభ్యసించుటను, ఇంకా కొందరు రాజకీయ పరంగా ఆధిక్యతను సాధించుటను తమ లక్ష్యముగా ఎంచుకుంటారు. కావున ప్రతి ఒక్కరు ఏదో ఒక లక్ష్యంను తమ కోసం ఎంచుకున్నప్పుడు మరి మీరు ఎందుకు అందరికి ప్రయోజనకరమైన మంచి విషయాలను మీ లక్ష్యముగా ఎంచుకోవడం లేదు?. ఏ ప్రాధాన్యతలో కూడ ఇతరులు మనలను అధిగ మించకూడదని మీరు నిర్ణయించుకోవాలి.

(తదుపరి సంచికలో )

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

### రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నమాజ్:

హజ్రత్ జాబిర్ రజి బిన్ సమ్రహ్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ సఅద్ రజి హజ్రత్ ఉమర్ రజితో "నేను కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నమాజ్ వలే ప్రజలకు జొహర్ మరియు అసర్ నమాజ్‌లను చదువించేవాడిని. ఆ విధానంలో నేను ఏ కొద్ది పాటి వ్యత్యాసాన్ని కూడ రానివ్వలేదు. మొదటి రెండు రకాతులను ఎక్కువ సమయం చదువించే వాడిని, తదుపరి రెండు రకాతులను తక్కువ సమయం చదువించే వాడిని " అని తెలుపగా, అందుకు హజ్రత్ ఉమర్ రజి " నీ విషయంలో నాకు ఇలాంటి నమ్మకమే ఉన్నది" అని సమాధానం ఇచ్చారు.

నోట్: సఅద్ రజి అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గొప్ప విశిష్టతలు గల బద్రి అనుచరులైన హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజియల్లాహ్ తాలా అన్హు గారు. వీరు కూఫా నగరానికి గవర్నర్‌గా కొనసాగేవారు. కూఫా ప్రజలు వీరి రజిపై మొదటి రెండు రకాతులు ఎక్కువ సమయం, చివరి రెండు రకాతులు తక్కువ సమయం నమాజ్ చదువించు తున్నారని హజ్రత్ ఉమర్ రజి వద్ద ఫిర్యాదు చేశారు.

(సహి బుఖారి, భాగం 2, కితాబుల్ అజాన్, బాబ్ వ జవాబుల్ ఖిరాతు లిల్ ఇమామి వల్ మామూమ్ ఫి స్వలాతి కుల్లిహా ఫిల్ హజ్రి వల్ సఫరి , ప్రచురణ ఖాదియాన్ 2006)

హజ్రత్ అబ్దుల్లాహ్ రజి బిన్ అబీ ఖతాదహ్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జొహర్ నమాజ్ మొదటి రెండు రకాతులలో ఫాతిహా పఠనము తరువాత రెండు సూరహ్‌లను పఠించేవారు. మొదటి రకాత్‌లో పెద్ద సూరహ్‌ను, రెండవ రకాత్‌లో చిన్న సూరహ్ పఠించేవారు. అప్పుడప్పుడు కొన్ని కొన్ని సూక్తులు కూడ మాకు వినిపించేవి. అదే విధముగా అసర్ నమాజ్‌లో కూడ ఫాతిహా సూరహ్ పఠనం తరువాత రెండు సూరహ్‌లను పఠించేవారు. మొదటి రకాత్‌లో పెద్ద సూరహ్‌ను పఠించేవారు, నమాజ్ ఫజర్‌లో కూడ హుజూర్ (స) మొదటి రకాత్‌లో పెద్ద సూరహ్‌ను రెండవ రకాత్‌లో చిన్న సూరహ్‌ను పఠించేవారు. (సహి బుఖారి, కితాబుల్ అజాన్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:-

వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయడం.

వ్యాసకర్త: మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్

(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

(గత సంచిక తరువాయి భాగం)

.... తమ ప్రియమైన ధనమును అతని మార్గములో ఖర్చు చేయువారే ఈ జమాఅత్‌లో చేరిన వారని భావించబడునని అల్లాహ్ తాలా నిశ్చయముగా పదే పదే తెలుపెను. మీరు ఒకే కాలములో ధనమును మరియు దేవున్ని రెండింటిని ప్రేమించడం అనేది సాధ్యము కాని విషయం. కేవలం ఒకదానిని మాత్రమే ప్రేమించగలరు. కావున అల్లాహ్‌ను ప్రేమించు వారే అదృష్టవంతులు. ఒకవేళ ఎవరైనా మీలో దేవున్ని ప్రేమించి, అతని మార్గంలో ధనమును ఖర్చు చేసినచో అతని ధనములో ఇతరుల కన్న అధికముగా సంవృద్ధి కల్గునని నేను భావిస్తున్నాను. ఎందుకనగా ధనము స్వయముగా రాదు. అది కేవలం దేవుని అనుమతితో వచ్చును. కావున దేవుని కోసం తన ధనములో కొంత భాగాన్ని వదిలి వేయువారు తప్పకుండా ఆ భాగమును తిరిగి పొందెదరు. కాని ధనమును ప్రేమించి, దైవ మార్గంలో చేయవలసిన సేవ చేయని వ్యక్తి ఒకరోజు తప్పక తన సర్వస్వంను కోల్పోవును.

మీ ప్రయత్నాల వలన ధనము వచ్చునని ఆలోచించకుము. అది కేవలం దేవుని అనుమతితోనే వచ్చునని గుర్తుంచుకొనుము. అదే విధముగా మీరు కొంత ధనమును అతని మార్గంలో ఖర్చు చేసి, లేదా ఏదేని కార్యమును నెరవేర్చి అల్లాహ్‌పై, అతని ప్రవక్తపై ఉపకారము చేశానని భావించుకొనకుము. అతడు మీకు సేవ చేయు భాగ్యము కల్పించడమే అతడు మీకు చేసిన ఉపకారమని తెలుసుకొనుము. అల్లాహ్ మీ సేవలకు అతీతుడని నేనే పదే పదే తెల్పుచున్నాను. అతడు మీకు సేవచేయు అవకాశమును కల్పించడమే అతని అనుగ్రహము. (మజ్మూఆ ఇస్తిహారాత్, సంపుటి 3, పుట 497-498)

" లోభితనం, విశ్వాసం రెండు ఒకే హృదయంలో ఏకము కాలేవని నేను నమ్ముచున్నాను. స్వచ్ఛమైన మనస్సుతో అల్లాహ్‌ను విశ్వసించు వ్యక్తి కేవలం తన ఇనుప పెట్టెలో దాచుకున్న ధనమును తన ఆస్తిగా భావించడు. అతడు దేవుడిచ్చిన సంపధలన్నింటిని ఆస్థిగానే భావించును. సూర్యకిరణాల వలన అంధాకారం తొలిగిపోయినట్లుగా అతని లోభితనం కూడ దూరం మగును..... ఆ సమయంలో మీరు ఏదేని సత్కార్యము చేసినను, లేదా ఆ సమయంలో ఏదేని సేవ అందించినను. తమ విశ్వసనీయతపై ముద్రను వేసుకున్న వారగుదురు. ఫలితముగా మీ వయస్సు పెరిగి పోవును. మీ సిరిసంపధలలో శుభములు కల్గును."

(మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి 3, పుట 498)

" నేడు ఇస్లాం ధర్మమునకు ప్రాణం పోయడమే నా దృష్టిలో ముఖ్యమైన కర్తవ్యము. ఇస్లాంకు అన్ని రకాల సేవల అవసరం గలదు. దాని అవసరాల రీత్య మనము మరే అవసరానికి ప్రాధాన్యతను ఇవ్వలేము. ...... నేడు అత్యవసరముగా మనము చేయవలసినదేమనగా సాధ్యమైనంత వరకు, శక్తి సామర్థ్యములు ఉన్నంత వరకు ఇస్లాంకు సేవ చేయడమే. ఇస్లాం పునర్జీవనం కోసం సాధ్యమైనంతగా ఖర్చు చేయవలసి ఉండును.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 327)

" తమను తాము బైఅత్ చేసిన వారిలో లెక్కించుకొను వారందరు నేడు తన ధనముతో ఇస్లాంకు సేవ చేయగలరు. బైఅత్ చేసిన ప్రతి వ్యక్తి తనకు సాధ్యమైనంత వరకు సహాయము చేయవలెను. తద్వారా అల్లాహ్ తాలా కూడ వారికి సహాయం అందించును. .... ప్రతి వ్యక్తి యొక్క స్వచ్ఛత అతని సేవ ద్వారానే గుర్తించబడుతుంది. ప్రియులారా! ఇది ధర్మము కొరకు, ధార్మిక లక్ష్యాల కోసం సేవ చేయు సమయం. ఈ అవకాశమును అదృష్టముగా భావించుము. దీనిని వదులుకున్నచో మరెన్నడు అవకాశం లభించదు."

(కిస్తియే నూహ్, రూహాని ఖజయిన్ సంపుటి 19, పుట 83)

" ధనమును అతిగా ప్రేమించకుము. ఎందుకనగా మీరు ధనమును వీడనిచో ధనము మిమ్ము వీడు సమయం వచ్చును."

(మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి3, పుట 318)

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించిరి:

"ఇది హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కాలము, ఈ కాలంలో ఆర్థిక పరమైన త్యాగంతో జిహాద్ చేయవలసి ఉన్నది. ఎందుకనగా ఈ త్యాగం చేయకుండా ఇస్లాంపై గల ఆరోపణలను ఖండించుటకు తగిన లెటరేచర్‌లను ప్రచురించలేము, పవిత్ర ఖుర్ఆన్‌ను వివిధ భాషలలో అనువాదించలేము. అనువాదించిన పవిత్ర ఖుర్ఆన్‌ను ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింప చేయలేము. మిషన్‌హౌజ్‌లను నిర్మించలేము. మురబ్బి మరియు ముబల్లిఘ్‌లను తయారు చేయలేము. తయారు చేయబడిన మురబ్బీలను, ముబల్లిఘ్‌లను వివిధ ప్రాంతాలకు పంపించలేము. మస్జిద్‌లను నిర్మించలేము. పాఠశాలలు, కళాశాలలు నిర్మించి వాటి ద్వారా పేద పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించలేము. ఆసుపత్రిల ద్వారా బాధిత కుటుంబాలకు వైద్యం అందించలేము. మానవ సేవ చేయలేకపోవుదుము. ప్రపంచములోని ప్రతి మూలలో ఉన్న ప్రతి వ్యక్తి వరకు ఇస్లాం సందేశము చేరనంత వరకు, పేదవారి అవసరాలను తీర్చుటకు ఒక ప్రక్కా ప్రణాళికను అమలు చేయనంత వరకు ఈ ఆర్థిక పరమైన జిహాద్ కొనసాగుతుండాలి. కావున తమ తమ సామార్థ్యములను అనుగుణముగా ప్రతి అహ్మది ఈ జిహాద్‌లో భాగస్వామ్యులు కావాలి." (జుమఅ ప్రసంగం, మార్చి 31, 2006, ప్రచురణ అల్ ఫజల్ లండన్ 21 ఎప్రిల్ 2006, పుట 6)

విశ్వసనీయత గల ఆర్థిక త్యాగాల సంఘటనల ఉదాహరణలు:

దేవుని ఆదేశమును ఆలకించి ప్రభావితం చెందుతూ తమ జీవితమును ఒక్క క్షణములో మార్చుకునే లక్షణముతో అల్లాహ్ తాలా మానవున్ని సృష్టించెను. హజ్రత్ ఉమర్ (ర) ను గూర్చి కాన వఖాఫన్ ఇన్‌దల్ ఖుర్ఆన్ అనగా పవిత్ర ఖుర్ఆన్ సూక్తిని ఆలకించిన వెంటనే ఆచరించేవారు, ఇతర ఆలోచనల నుండి వదిలివేసేవారు. హజ్రత్ అబూబకర్ (ర) నోటి వెంట వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహి ర్రుసుల్. (ఆలే ఇమ్రాన్ :145). అనే పవిత్ర ఖుర్ఆన్ సూక్తిని విన్న తరువాత హజ్రత్ ఉమర్ (ర) పరిస్థితి ఎలా మారింది?. తల తీస్తానన్న ఖడ్గం చేతిలో నుండి జారిపోయినది. స్వయముగా నిలబడలేక పోయిరి. కొన్ని సార్లు ప్రవక్త (స) ప్రవచనములు వారి చెవిలో పడగానే వారి జీవితంలో ఒక గొప్ప పరివర్తనవ జరుగుతుంది. వీధిలో నడుస్తున్న అనుచరుడి చెవిలో "కూర్చొనుము" అనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశ పదజాలం పడగానే, ప్రత్యక్షముగా ఆ అనుచరుడు ఉద్దేశింపబకున్నను, వెంటనే నేలపై కూర్చొనెను. మధ్యపానం విచ్చల విడిగా కొనసాగుచున్న రోజులవి." నేటి నుండి మధ్యపానం నిషేదించబడినది" అనే చాటింపును వినగానే, మత్తులో ఉన్న కూడ అనుచరులు లేచి మధ్యం గల కుండలనన్నింటిని కర్రలతో ముక్కలు మక్కలు చేసిరి. వాస్తవవానికి సత్కార్యములో ప్రతి విశ్వాసి ఈ విశ్వాస ప్రామాణికమును పొందుటకు ప్రయత్నించవలెను. ఈ ఉద్దేశంతోనే ప్రతి ఉపన్యాసంలో పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను, అహదీస్‌లను, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఉపదేశమును క్రోడికరించడం జరుగుతుంది. ఫలితముగా విశ్వాసుల హృదయాలలో పవిత్రతో పాటు ఒక నూతన ఉత్సాహం ఒరవడుతుంది.....

(10వ పేజిలో చదువగలరు)

# జుమా ప్రసంగము

నేటి కాలంలో అల్లాహ్ తాలా తన వాగ్దానం మేరకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఈ కాలపు ధార్మిక నాయకుడిగా, న్యాయబద్ధుడు, ధర్మబద్ధుడిగా అవతరింపజేశాడు.

కావున న్యాయబద్ధుడైన, ధర్మ బద్ధుడైన వారు (అ) ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను అనుసరించి, ముస్లిం సమాజంలో నెలకొన్న అనేక సమస్యలను, వర్గ విభేదాలను, వారి తప్పుడు విశ్లేషణలను, వాటి వలన వ్యాప్తిచెందిన వైశమ్యాలను దూరం చేసి ఒకే సమాజంగా తీర్చిదిద్దుతూ, వారికి దైవారాధనల వైపు ఆసక్తిని పెంపొందించవలసిన బాధ్యత గలదు.

ప్రస్తుతం మనం మొహర్రం మాసంలో ఉన్నాము. ఇస్లామీయ సంవత్సరములో ఇది మొదటి మాసం. ఆంగ్ల సంవత్సరము ప్రారంభం కాగానే మనం ఒకరికొకరం శుభకాంక్షాలు తెల్పుకుంటాము. కాని దురదుష్టవశాత్తు, దురదుష్టం కొద్దీ ఇస్లాం మాసం ప్రారంభం కాగానే అనేక ముస్లిం దేశాలలో నెలకొన్న వర్గ పోరు వలన రక్తపాతం సృష్టించబడుతుంది.

నాకు తెలిసినదేమనగా, ఒక వ్యక్తి హజ్రత్ అబూబకర్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ రజీయల్లాహు అలైహిం అజ్మయీన్‌ల వంటి నడవడికను నడవనంత వరకు ఏ వ్యక్తి కూడ ముసల్మానుడు, విశ్వాసుడు అనబడడు. వారు ప్రాపంచికతను ప్రేమించలేదు. పైగా వారు తమ జీవితాలను అల్లాహ్ మార్గానికి అంకితం చేశారు.

హజ్రత్ సిద్దీఖ్-ఏ-అక్బర్ రజియల్లాహు తాలా అన్‌హ్, హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజియల్లాహు తాలా అన్‌హ్, హజ్రత్ జున్నూరైన్ అనగా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు మరియు హజ్రత్ అలీ ముర్తజా రజియల్లాహు అన్‌హు వీరందరు నిజానికి ధార్మిక స్థాపాల వంటివారు. అబూబకర్ రజియల్లాహు అన్‌హు ఇస్లాం కొరకు రెండవ ఆదామ్ వంటివారు.

అదే విధముగా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ మరియు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ అన్‌హుమాలు ధార్మికతలో సత్యవంతులు, న్యాసులు కానిచో పవిత్ర ఖుర్‌ఆన్‌లోని సూక్తులను దైవ సూక్తులుగా భావించుటలో ఖచ్చితముగా మనకు సమస్యలు ఎదురయ్యేవి.

హుసేన్ రజి లేదా హజ్రత్ ఈసా (అ)వంటి సత్కార్యుణ్ణి దూషించిన వాడు ఒక్క రాత్రి కూడ బ్రతకలేడని నేను నమ్ముచున్నాను. నా మిత్రుని శత్రువు నా శత్రువు అనే దైవ హెచ్చరిక అతణ్ణి తక్షణమే శిక్షించును. ఆకాశ వివేకములను అర్థము చేసుకున్న, దైవ కార్యములను గ్రహించిన వ్యక్తి శుభకరమైన వ్యక్తి. వారు తెలిపిన ఈ హదీసు భావమేమనగా నా స్నేహితునితో శత్రుత్వము చేసిన వ్యక్తితో నేను యుద్ధము ప్రకటించితిని. ఆ హదీసు ఇట్లు గలదు.
مَنْ عَادَلِیْ وَلِیًّا فَقَدْ اٰذَنْتُهٗ بِالْحَرْبِ

ఒక కథనము ప్రకారము హజ్రత్ ఇమామ్ హుస్సైన్ రజి శరీరముపై 33 బర్ఛీల గాయములు, 43 ఖడ్గ గాయములే గాక బాణములతో కూడ గాయములు తగిలినట్లు గలదు. అనంతరం వారి తల నరికి గవర్నర్‌కు పంపబడెను. అతడు ఈ తలను కూఫాలో వేలాడదీసెను.

యజీద్ ఒక అపవిత్ర భూ కీటకము, క్రూరుడని మేము విశ్వసిస్తాము. ఒక వ్యక్తి విశ్వాసుడు అనబడుటకు కావలసిన లక్షణాలు అతనిలో లేకుండెను. విశ్వాసుడు అనబడుట అంత సులభమైన విషయము కాదు. అల్లాహ్ తఆలా ఇటువంటి వ్యక్తుల గురించి ఇట్లన్నాడు.
قَالَتِ الْاَعْرَابُ اٰمَنَّا قُلْ لَّمْ تُؤْمِنُوْا وَلٰكِنْ قُوْلُوْٓا اَسْلَمْنَا అనగా ఎవరి కర్మలు వారి విశ్వాసముపై సాక్ష్యమిచ్చునో వారే విశ్వాసులు.

ఇస్లాం విజయమును అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అందించుననే విషయము, వాస్తవికతను వీరు అర్థము చేసుకొందురుగాక! ఈ కాలపు ఇమామ్, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేయుటలో మన సఫలము దాగి వున్నదనే విషయమును వీరు గ్రహింతురు గాక! అల్లాహ్ తఆలా వీరిని ఇందుకు అనుగ్రహించుగాక!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 ఆగష్టు 2020, (28 జహూర్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

నేటి కాలంలో అల్లాహ్ తాలా తన వాగ్దానం మేరకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఈ కాలపు ధార్మిక నాయకుడిగా, న్యాయబద్ధుడు, ధర్మబద్ధుడిగా అవతరింపజేశాడు. కావున న్యాయబద్ధుడైన, ధర్మ బద్ధుడైన వారు (అ) ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను అనుసరించి, ముస్లిం సమాజంలో నెలకొన్న అనేక సమస్యలను, వర్గ విభేదాలను, వారి తప్పుడు విశ్లేషణలను, వాటి వలన వ్యాప్తిచెందిన వైశమ్యాలను దూరం చేసి ఒకే సమాజంగా తీర్చిదిద్దుతూ, వారికి దైవారాధనల వైపు ఆసక్తిని పెంపొందించవలసిన బాధ్యత గలదు. అందుకే నేడు ముస్లిం సమాజంలో ఉన్నటు వంటి విభిన్న వర్గాల సత్యస్వభావులు పరిశీలన దృక్పథంతో ముస్లిం వర్గాల విభేదాల బాధను గ్రహిస్తూ, వారు తమ విజ్ఞత, వివేకం దుఆల సహకారంతో ఆయా సమస్యల పరిష్కారానికై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరిపోవడాన్ని మనం చూస్తూనే ఉన్నాము. ప్రతి సంవత్సరము ఇలాంటి వారు లక్షల సంఖ్యలో చేరిపోతున్నారు. అందుకు కారణం అహ్మదియ్యా జమాఅత్ ఏదేని ఒక్క వర్గానికి లేదా ఒక్క సిద్ధాంతానికి చెందిన సమస్యాత్మక విభేదాలను, విమర్శన, విశ్లేషణల పరిష్కారము కొరకు ఏర్పడిన జమాఅత్ కాదు. ఇది కేవలం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిల ప్రకారం మరియు అల్లాహ్ తాలా వాగ్దానాలను అనుసరించి ఈ చివరి కాలంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసుడి ద్వారా స్థాపించబడునటు వంటి జమాఅత్. కావున ఈ జమాఅత్‌లో పాల్గొను వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేరి, సున్ని మరియు షియాల మధ్య ఉన్నటు వంటి ఈ విభేదాలను లేదా ఇతర వర్గముల మధ్య ఉన్నటువంటి సమస్యలను అంతమొందించి ఒకే సమాజంగా రూపుదిద్దుకోవలసి యున్నది. ముసల్మానులకు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను అందిస్తూ ఒకే సమాజంగా రూపు దిద్దుకోవలసి యున్నది. ఈ కార్యదీక్షత కొరకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారు. ఈ కార్యదీక్షత కొరకే దైవాదేశం మేరకు వారు (అ) ఈ జమాఅత్‌ను స్థాపించారు. ఈ కార్యదీక్షతను అమలు పర్చుటకై "భూమండలంపై ఉన్న ముసల్మానులందరిని ఒకే ధర్మంపై ఏకం చేయుము. వ అలా దీనిన్ వ్వాహిదిన్ " అల్లాహ్ తాలా వారి(అ)కి సువార్తవాణి ద్వారా

తెలియజేశాడు. (తజ్‌కిరహ్: పుట 490, ఎడిషన్ 4)

అల్లాహ్ తాలా వారి (అ) కి అప్పగించినటు వంటి ఈ బాధ్యతను వారి తదనంతరం ఖిలాఫత్‌తో అనుసందానం చేసుకుంటూ, ఖిలాఫత్ బైఅత్ చేసి నెరవేర్చుట జమాఅత్ సభ్యుల బాధ్యత. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన గత 130 సంవత్సరాల నుండి మనం ఈ బాధ్యతనే నెరవేర్చు తున్నాము. ఖిలాఫత్ ప్రారంభమైన నాటి నుండి చూసిన కూడ 112 సంవత్సరాలు అవుతుంది. అంతకు ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ బాధ్యతను స్వయముగా నెరవేర్చారు. ఈ బాధ్యతను నెరవేర్చు క్రమంలో ముసల్మానులకు పవిత్ర ఖుర్‌ఆన్, సున్నత్-ఏ- నబ్వీ సల్లల్లాహు అలైహి వసల్లం, అహాదీస్ మరియు నేటి కాలపు ఇమాం, న్యాయబద్ధుడి, ధర్మబద్ధుడి వివేకవంతమైన విశ్లేషణలను అందించడమే గాకుండా ముస్లిమేతరులకు కూడ ఇస్లాం అందమైన బోధనలను పరిచయం చేస్తూ వారిని కూడ ఇస్లాం ధర్మంలో చేర్చుటకు ప్రయత్నిస్తున్నాము. కావున మసీహ్ మౌవూద్ మరియు న్యాయబద్ధుడు, ధర్మబద్ధుడి జమాఅత్ విభేదాలను అంతమొందించుటకే స్థాపించబడింది. వ్యతిరేకతలు, వాజ్యములు, దూషణలు, కఠినత్వములను ఎదురైనప్పటికి మన వైపు నుండి ప్రతి ఒక్కరికి శాంతి సామరస్యలతో కూడిన దుఆల సందేశమే అందించడం జరుగుతుంది. నిజానికి మనము సత్య ధర్మాన్ని విస్తరించకుండా, సత్య ప్రచారం చేయకుండా కూర్చోవడం లేదు. ఇందుకోసం త్యాగాలు కూడ చేస్తున్నాము. గతంలో మనం ఎన్నడు కూడ తగాదాలకు, దూషణలకు పాల్పడలేదు, ఇక ముందు కూడ పాల్పడబోము. దైవ సమాజీకులను వ్యతిరేకిస్తుంటారు. వారు కొన్ని దౌర్జన్యాలను భరించవలసి ఉంటుంది. చివరికి అల్లాహ్ తాలా దైవ సమాజీకులకే విజయాన్ని ప్రసాదిస్తాడు. ఇందుకై మనం దుఆలు కూడ చేస్తున్నాము. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ కాలపు ధార్మికనాయకుడి సందేశాన్ని వివిధ దేశాల ప్రజలకు, వివిధ మతాల ప్రజలకు చేరవేయుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నాలు కొనసాగి స్తున్నాము. కావున నేను ముస్లిం సమాజానికి, సత్యస్వభావంతులకు, సత్యాన్వేషకులకు, అలజడులు అల్లరులు అంతం కావాలని ఆశించువారికి, విజ్ఞానవంతులకు, మేథావులకు తెలియ జేయునదేమనగా, ఇస్లాం ప్రారంభపు కొన్ని దశాబ్దాలను మినహాయించి అనేక వందల సంవత్సరాల నుండి ముసల్మానులు భిన్నాభిప్రాయాలతో విడిపోయి తమ ఐక్యతను, సంఘటితమును బలహీన పర్చుకుంటూ వస్తున్నారు అనే విషయాన్ని మీరు శ్రద్ధగా గ్రహించండి. ప్రస్తుతం మనం మొహర్రం మాసంలో ఉన్నాము. ఇస్లామీయ సంవత్సరములో ఇది మొదటి మాసం. ఆంగ్ల సంవత్సరము ప్రారంభం కాగానే మనం ఒకరికొకరం శుభకాంక్షాలు తెల్పుకుంటాము. కాని దురదుష్టవశాత్తు, దురదుష్టం కొద్ది ఇస్లాం మాసం ప్రారంభం కాగానే అనేక ముస్లిం దేశాలలో నెలకొన్న వర్గ పోరు వలన రక్తపాతం సృష్టించబడుతుంది. అత్యున్నత ప్రామాణికాలతో శాంతి సామరస్యతలను బోధించునట్టి ఈ ధర్మములో, ఈ ధర్మాన్నే అనుసరించునట్టి ముస్లింలు నూతన సంవత్సరం ప్రారంభం కాగానే అల్లరులు అలజడులకు, హింసాత్మక ఘటనలకు ఎందుకు పాల్పడుచున్నారో ఒక్కసారి ఆలోచించండి. మన నడవడికలను మనం మార్చుకోవాలి. మనం ఏ విధముగా ముసల్మానులను ఒకే తాటిపైకి తీసుకరాగలము?, ఈ అల్లరులు, అలజడులను, ఉగ్రకార్యకలపాలను ఎలా అంతమొందించగలము? అనే మార్గాలను అన్వేషించాలి. మన ప్రియతమ నాయకుడు, ఆధర్శమూర్తి, ఖాతముల్ అన్బియా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం "ఇస్లాంకు ప్రపంచ ఆధిక్యత సంతరించిన తరువాత ఒక బలహీన కాలం వస్తుందని హెచ్చరించిన చోటనే ఆ కాలంలో ప్రవక్తుత్వ విధానంపై కొనసాగునట్టి ఖిలాఫత్ వ్యవస్థకు పునాది పడుతుంది" అని శుభవార్తను ఇచ్చారనే విషయాన్ని గ్రహించాలి. ఏ సమస్య వలన ముసల్మానులలో విభేదాలు తలెత్తినాయో ఆ విభేదాలే చివరికి ప్రవక్తుత్వ విధానంపై కొనసాగు ఖిలాఫత్ స్థాపన తరువాత ముస్లిం సమాజ ఐక్యతకు కారణమగును. ముసల్మానుల ఐక్యతకు, అభివృద్ధికి ప్రకాశవంతమైన నిదర్శనంగా నిలుచును. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌లలో చివరి కాలంను గూర్చి పేర్కొన్న సూచనలు, సంకేతాలు నేటి కాలంలో పూర్తి అవుతున్నాయి, కొన్ని సంకేతాలు పూర్తి అయినాయి. అని నేటి పరిస్థితులు మనకు తెలియజేయుచున్నప్పుడు, సున్ని, షియా మరియు వివిధ వర్గాల, వివిధ సమస్యలను అంతమొందించి మనందరిని ఏకం చేయునట్టి న్యాయబద్ధుడు, ధర్మబద్ధుడైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన దాసుడిని ఎందుకు అన్వేషించకూడదు?. స్వయముగా మార్గభ్రష్టులై ఒక పెద్ద సమాజాన్ని మార్గభ్రష్టత్వం వైపు తీసుకెళ్ళుచున్నటు వంటి పేరు గాంచిన అంధత్వ ఉలమాలను అనుసరించకండి. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహాదీస్‌లలో పేర్కొన్న సంకేతాలు పూర్తి గావించబడుతున్నప్పుడు అవతరించవలసిన వారు ఎవరు? అని మనం తప్పకుండా ఆలోచించాలి, అన్వేషించాలి. ఇస్లాం ధర్మము మరల పునరుద్దరింపబడుటకు అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించు వారు ఎవరు? అల్లాహ్ తాలా ఎవరిని అవతరింపజేయును? అని తెలుసుకొనుటకు ప్రయత్నించాలి. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారికే అల్లాహ్ తాలా ఈ బాధ్యతలను అప్పగించారని, వారి ద్వారానే అల్లాహ్ తాలా ఇస్లాం పునరుద్దరణ కార్యక్రమాలు చేపట్టుచున్నాడని, ఇక ముందు కూడ చేపట్టునని, వారే ఈ వివాదాలను, అలజడులను శాంతి సామరస్యములలోకి మార్చుదురని అహ్మదీయులమైన మనం ప్రచారం చేస్తున్నాము. కావున ఒకవేళ మనం వివేకవంతులమే అయినచో ఈ మొహర్రం మాసంను కేవలం శోకోద్రమమైన మాసంగా, తమ ఈర్ష్యా, రాగద్వేషాలు, ఆవేశాలను బహిర్గతపర్చు మాసంగా, తమ స్వార్థపూరిత భావాలను బహిర్గతం చేయు మాసంగా కాకుండా ఒకరినొకరు ప్రేమానురాగాలతో పలకరించుకొను మాసంగా మలుచుకోవలెను. ఇస్లాం బోధిస్తున్న స్వచ్ఛమైన బోధనలను అనుసరించవలెను. అల్లాహ్ తాలా అవతరింప జేసిన ఈ కాలపు న్యాయబద్ధుడు, ధర్మ బద్ధుడైన మార్గదర్శకుడి మార్గమునే అనుసరించుము. అప్పుడే మనం స్వచ్ఛమైన ముసల్మానులం అనుబడుతాము, అప్పుడే మనం ప్రపంచాన్ని మన దారిలో నడిపించుకోగలము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఒక ముస్లిం పండితుడికి ఇలా నచ్చజెప్పారు: " నా స్థానం ఒక సాధారణ మౌల్వీకి ఉన్నటు వంటి స్థానం కాదు. నా స్థానం ప్రవక్తల సాంప్రదాయబద్ధమైన స్థానం. నన్ను ఒక ఆకాశ వ్యక్తిగా స్వీకరించుము. ఫలితముగా ముసల్మానులలో ఉన్నటు వంటి తగాదాలు, రాగదేష్వాలన్ని ఒక క్షణంలోనే అంతమైపోతాయి. అల్లాహ్ తాలా వైపు నుండి న్యాయబద్ధుడిగా అవతరించిన వ్యక్తి చేసిన పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల అనువాదమే సరైన అనువాదం అనబడుతుంది. అతడు దృవీకరించు హదీస్‌యే సరైన హదీస్ అనబడుతుంది. అలా కానిచో సున్ని షియాల గొడవలు ఎన్నడు పరిష్కారం కాజాలవు. నేటి వరకు పరిష్కరించబడలేదు. షియా వారు ఒకవేళ ఖలీఫాలను అవమానపర్చినచో అనగా షియా వారు మొదటి ముగ్గురు ఖలీఫాలను అవమాని స్తుంటారు. వారిని గూర్చి తప్పుడు పదాలు ఉచ్చరిస్తుంటారు. ఇతరులలో కొందరు హజ్రత్ అలీ వజీయ కరముల్లాహ్ వజీయను గూర్చి ఇలా ప్రచారం చేస్తున్నారు:

బర్ ఖిలాఫత్ దిలష్ బసే మాయిల్
లేక్ బూబకర్ షుద్ దర్‌మియాన్ హాయిల్

అనగా: మనస్సులో ఖిలాఫత్ ఆకాంక్ష గలదు. కాని అబూబకర్ మధ్యలో చేరినాడు. అనగా హజ్రత్ అలీకి ఖలీఫా కావాలనే కోరిక ఉండేది. మరల వారిట్లు తెల్పినారు: కాని నేను తెల్పునదేమనగా, వీరు ఈ విధానాలన్నింటిని విడనాడి నాలో కలువనంత వరకు వీరు సత్యాన్ని గ్రహించలేరు. ఒకవేళ ప్రజలకు నమ్మకం ఏర్పడనిచో ఏదో ఒక రోజున తప్పకుండా మరణించ వలసి ఉంటుంది అనే విషయాన్ని అయినా నమ్మవలెను. మరణించిన తరువాత దుష్టుడికి మోక్షం లభించదు. ఏదో ఒక రోజున మరణించవలసి యున్నప్పుడు, దుష్టుడికి మరణించిన తరువాత మోక్షం లభించనప్పుడు, మీ రాత్రింభవళ్ళ ప్రయత్నాలు ఒక సత్యస్వభావుడి దృష్టిలో అమోదయోగ్యం కానప్పుడు పవిత్రుడైన దైవం ముందు మీ ఆరాధనలు ఎలా స్వీకరించబడుతాయి?. మానవుడు చెడు పనులు చేస్తూ, దౌర్జన్యానికి పాల్పడినచో అతని ఆరాధనలు దేవుని దృష్టిలో ఆరాధనలుగా పరిగణించబడవు. అందుకోసమే ఈ విధముగా తెల్పుచున్నాను. ఈ కారణం చేతనే నేను మీమ్ము నా సన్నిధికి రమ్మని, నా మాటలను ఆలకించమని, ఫలితముగా మీకు నిజం తెలుస్తుందని

ఆహ్వానిస్తున్నాను. నేను మీ పాపముల నుండి మిమ్ములను పూర్తిగా దూరం చేయాలని చూస్తున్నాను. కావున నిజమైన ప్రాయశ్చిత్తం చేసుకొని విశ్వాసుడిగా మారిపొమ్ము. కల్పితాలు, తప్పుడు సిద్ధాంతాలను విడనాడుము. నిజమైన ప్రాయశ్చిత్తం చేసుకొనుము అప్పుడే విశ్వాసుడిగా గుర్తించబడుతారు. పైగా మీరు ఏ ధార్మిక నాయకుడి కోసం నిరీక్షిస్తున్నారో ఆ ధార్మిక నాయకుడిని నేనే. అందుకు కావాలసిన సాక్షాన్ని నా నుండి పొందుము. "

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 140-141)

ధార్మిక అవగాహన పెంపొందుటకు ఇది సరైన మార్గము. పరస్పర తగాదాలను, పౌరుషాలను పూర్తిగా విడనాడి, అల్లాహ్ సన్నిధికి చేరుకొనుము. అతనినే యాచించుము. నిజమైన ప్రాయశ్చిత్తం చేసుకోండి. ఈ స్థితితో మనస్సును అన్ని రకాల మలినాల నుండి పరిశుభ్రముగా చేసుకొని అల్లాహ్ తాలా ముందు మోకరిల్లినప్పుడే అల్లాహ్ తాలా మార్గదర్శకంను చూపుతాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నలుగురు ఖలీఫాల గొప్పదనాన్ని, వారి ఉన్నత స్థాయిని, మహాత్యంను గూర్చి ఒకచోట ఈ విధముగా తెల్పినారు:

"నాకు తెలిసినదేమనగా, ఒక వ్యక్తి హజ్రత్ అబూబకర్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ రజీయల్లాహు అలైహిం అజ్మయీన్‌ల వంటి నడవడికను నడవనంత వరకు ఏ వ్యక్తి కూడ ముసల్మానుడు, విశ్వాసుడు అనబడడు. వారు ప్రాపంచికతను ప్రేమించలేదు. పైగా వారు తమ జీవితాలను అల్లాహ్ మార్గానికి అంకితం చేశారు."

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 260-261)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దృష్టిలో ఒక వ్యక్తి ముసల్మానుడు, విశ్వాసుడు అనబడుటకు ఆ నలుగురు ఖలీఫాల నడవడిను అనుసరించవలెను. ఇది సాధ్యమైనపుడు వర్గ బేధాలు, సిద్ధాంత బేధాలు ఉండవు. పైగా వీటిని గూర్చి ఎలాంటి చర్చలు ఉండవు. వీరందరు మనకు ఆదర్శవంతులని అహ్మదియ్య ముస్లిం జమాఅత్ బలంగా విశ్వసిస్తుంది. ఈ జమాఅత్ ఈ సిద్ధాంతాన్ని కల్గియున్నప్పుడు, ముసల్మానులలో ఉన్నటు వంటి విభేదాలను అంతం చేసి వారిలో ఐక్యతను పెంపొందించు జమాఅత్‌గా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ నిలుస్తుంది కదా!. ఆ నలుగురు ఖలీఫాలకు ఒక ప్రత్యేక స్థాయి, గౌరవంలు గలవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అట్టి వారి స్థాయి, గౌరవములను గూర్చి వివిధ చోట్ల ఎంతో స్పష్టముగా తెలియజేశారు. వారిలో ప్రతి ఒక్కరికి ఉన్నటు వంటి ఆ స్థాయిలను తెలుసుకొనుటకు హుజూర్ (అ) గారి ఉపదేశముల నుండి నేను మీ ముందు కొన్నింటిని ప్రస్తావించెదను. తద్వారా మన సిద్ధాంతం ఏమిటి? మనం ఏ సిద్ధాంతాన్ని విశ్వసించుచున్నాము?, మన నమ్మకాలు ఏమిటి? అనే విషయాలు కూడ నూతన అహ్మదీయ యువతకు అర్థమవుతుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఈ విధముగా తెల్పుచున్నారు: ఆ కాలంలో కూడ ముసైల్మా అనగా హజ్రత్ అబూబకర్ రజి ప్రారంభ కాలంలో ముసైల్మా చీదరించుకొను విధానంలో ప్రజలను ప్రోగు చేసి పెట్టుకున్నాడు. తప్పుడు విశ్లేషణలు చేస్తూ, తప్పుడు విధానాలను సరైనవిగా ప్రకటిస్తూ కేవలం ప్రజలను ఏకం చేసుకొనుటకు తనతో పాటు కలుపుకున్నాడు. మరల ఇట్లన్నారు: అలాంటి సమయంలో హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడినప్పుడు వారు ఎలాంటి కష్టాలను ఎదుర్కొన్నారో ప్రజలు అర్థం చేసుకోవచ్చును. ఒకవేళ వారికి గట్టి పట్టుదల లేకున్నచో అనగా హజ్రత్ అబూబకర్ రజికు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వంటి విశ్వాసపు రంగు లేకున్నచో వ్యవహారము చాలా సమస్యాత్మకముగా ఉండేది. పైగా భయభ్రాంతులకు గురయ్యేవారు. కాని సిద్దీఖ్ ప్రవక్త ప్రతిచాయలలో ఒకరు. ప్రతి చాయ అనగా హుజూర్ (స) నీడ వారిపై పడుతుండెను. హుజూర్ (స) గుణగణాల ప్రభావం కూడ వారిపై చూపుతుండెను. మనస్సు మహోజ్వల తేజస్సుతో నిండి యున్నది. అందుకోసమే వారు ఆ ధైర్యాన్ని, సాహసాన్ని ప్రదర్శించారు. వారు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, స్థిరత్వములకు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఎలాంటి ఉదాహారణలు కనిపించవు. వారు పూర్తిగా ఇస్లామీయ జీవితాన్ని జీవించారు. ఈ వ్యవహారము ఎలాంటిదనగా, దీనిపై ఎలాంటి సుదీర్ఘచర్చ అవసరమే లేదు. ఆ కాలపు పరిస్థితులను గూర్చి చదవండి. ఆపై హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ ఇస్లాం కోసం చేసిన సేవలను అంచానా వేయండి. అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హ్ ఇస్లాం కొరకు రెండవ ఆదామ్ లాంటి వారని నేను నిజాన్ని చెబుతున్నాను. ఒకవేళ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అబూబకర్ ఉనికియే లేకున్నచో ఇస్లాం ఉనికియే ఉండేది కాదని నేను పూర్తి నమ్మకాన్ని కల్గి ఉన్నాను. అనగా శత్రువుల దాడుల నుండి కాపాడడం కోసం, ధార్మిక శాస్త్రాన్ని రక్షించుకోవడం కోసం ఆ కాలంలో అల్లాహ్ తాలా అబూబకర్ సిద్దీఖ్‌ను నిలబెట్టినాడు. వారు రజి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రత్యేక క్రమశిక్షణతో, ప్రత్యేక అనుబంధముతో ఇస్లాం ఉనికికి జీవితాన్ని ప్రసాదించారు. శత్రువుల దాడులను నిష్ప్రయోజనం, నిరాధారం చేశారు. మరల ఇట్లన్నారు: అబూబకర్ సిద్దీఖ్ ఇస్లాంకు పున:ర్ జీవితాన్ని ప్రసాదించి ఎంతో గొప్ప ఉపకారం చేశారు. తమ విశ్వాస శక్తితో తిరుగుబాటు దారులందరిని శిక్షించారు. శాంతియుత వాతవరణంను నెలకొల్పినారు. అల్లాహ్ తాలా తెల్పిన విధముగానే అనగా "నేను నిజమైన ఖలీఫా ద్వారా శాంతిని చేకూర్చెదను" అను భవిష్యవాణి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ ఖిలాఫత్‌తో పూర్తి అయినది. భూమ్యాకాశ్యములు కూడ ఇందుకు ఆచారణాత్మక సాక్ష్యానిచ్చాయి. ఇది సిద్దీఖ్ గొప్పదనం. ఆ పేరులోనే స్వచ్ఛదనం అత్యున్నత స్థాయికి చేరుకొని ఉన్నది. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 380-381).

మరల హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలాఅన్‌హ్ విశిష్టతలను తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఈ విధముగా తెల్పినారు: "అనుచరులలో హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు స్థానము ఏ మేరకు ఉన్నదో అంచనా వేయగలరా?. కొన్ని సార్లు వారి అభిప్రాయమును బలపరుస్తూ పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు అవతరించేవి. వారిని గూర్చి హదీస్‌లో షైతాన్ ఉమర్ నీడను చూసి కూడ పారిపోతుందని గలదు. మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: నా తరువాత ఎవరైన ప్రవక్తగా ఎన్నుకోబడినచో ఉమర్ ఎన్నుకోబడును. మూడవ హదీస్‌లో ఈ విధముగా గలదు: మొదటి సమాజంలో దైవసంభాషికులు ఉండేవారు. ఒకవేళ ఈ సమాజంలో కూడ ఎవరైన దైవ సంభాషికులు ఉన్నచో వారు ఉమర్ రజి అగుదురు."

(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 219).

మరొక చోట హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజిలను గూర్చి కలయికగా ఇలా తెల్పుచున్నారు: "నా దేవుడు నాపై ఈ విషయాన్ని ఈ విధముగా బహిర్గత పర్చాడు: సిద్దీఖ్, ఫారూఖ్ మరియు ఉస్మాన్ రజియల్లాహ్ అన్‌హులు సత్కర్మలు చేయువారు, విశ్వాసులు. పైగా అల్లాహ్ ఎన్నుకోబడిన వారిలో వీరు కూడ ఉన్నారు. దేవుని కరుణాస్వభావంతో ప్రత్యేకించ బడ్డారు. అనేక మంది అనుచరుల విజ్ఞత వారి ఉపకారములకు సాక్ష్యముగా నిలిచింది. వారు మహోన్నతమైన, మహత్యం కల్గిన దేవుని ప్రీతి కొరకు తమ జన్మస్థానాలను వీడారు. అన్ని యుద్ధాల భట్టీలోకి దూకారు. ఎండా కాలములలోని మిట్ట మధ్యాహ్నపు ఎండను, చలికాలములలోని అర్థరాత్రి చలిని ఏమాత్రం లెక్క చేయలేదు. ఒక విధముగా చూసినచో నవ యవ్వన ప్రియుల వలే ధార్మిక మార్గములో తమను తాము అర్పించుకున్నారు. తమవారి వైపు లేదా ఇతరుల వైపు ఆసక్తి చూపలేదు. సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ కొరకు అందరిని వదులుకున్నారు. వారి ఆచరణలలో సువాసన, వారి కార్యదీక్షతలో పరిమళాయింపు వెదజల్లేది. ఇవన్నియు వారి స్థాయికి చెందిన తోటలు. వారి సత్కార్యములు పూల తోటలను తలపింపజేస్తున్నాయి. వారి చివరి కాలపు సేవలు కూడ పరిమళాలను వెదజల్లే చల్లటి గాలుల వలే వారి ఔనత్యానికి సాక్షానిస్తున్నాయి. వారి తేజస్సు పూర్తి ప్రకాశంతో మనపై బహిర్గత మవుతుంది." (సిర్రుల్ ఖిలాఫా, ఉర్దూ అనువాదం పుట 25-26, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 326).

ఇక్కడ నేను చదివి వినిపిస్తున్నటు వంటి ఆధారాలు సిర్రుల్ ఖిలాఫాలోనివి. ఇది అరబి పుస్తకము. అరబి తర్జుమా చేసిన వారు ఇంత త్వరగా పూర్తి స్థాయిలో అనువాదం చేసి ఉండకపోవచ్చును. కాని రెండవ సారి అనువాదంను పునపరిశీలన చేసినప్పుడు మూల పుస్తకం నుండి ఆధారాలను కూడ ప్రస్తావించబడును.

హజ్రత్ అలీ రజి ఉపకారములను, వారి స్థాయి గౌరవాన్ని గూర్చి తెల్పుచూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు: " హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హ్ నిష్టాపరత కల్గినవారు, పవిత్ర స్వభావం గలవారు, కరుణామయుడైన దేవుని దృష్టిలో అందరికంటే ప్రీతిపాత్రులు. వారు జాతిలోనే మహోన్నతులు, కాలానికి నాయకులు. వారు అద్వితీయ దేవుని దైవ సింహం లాంటి వారు. దయాదక్షణ్యాలలో నిలకడ గలవారు, దానప్రదాత, స్వచ్ఛమైన మనస్సు గలవారు. వారి వ్యక్తిత్వం, ధైర్యం ఎంత గొప్పవనగా యుద్ధమైదానంలో శత్రువు సైన్యం ఎదురుపడినను తమ స్థానమును వీడేవారు కాదు. వారు జీవితమంతయు పేదరికంలోనే జీవించారు. మానవ జాతి ఆచరించూ నిష్టాపరతలోనే అత్యున్నత శిఖరానికి చేరుకున్నారు. వారు ధనమును, సంపదను పంచిపెట్టేవారు, ప్రజల బాధలను, కష్టాలను దూరం చేసేవారు. అనాథల, నిరాశ్రయుల, పొరుగువారి మంచి చెడులను చూసే వ్యక్తులలో అందరి కంటే ఉత్తమ స్థాయిని కల్గినవారు. వారు యుద్ధాలలో అనేక రకాల విన్యాసాలను ప్రదర్శించేవారు. ఖడ్గము, బాణాల యుద్ధాలలో వారు ఎన్నో ఆశ్చర్యకరమైన ఘటనలను చరిత్రకు ఎక్కించారు. వాటితో పాటు వారు ఎంతో మధురమైన సంభాషణలను, వివరణాత్మకమైన భాషను పలుకేవారు. వారి ప్రసంగాలు మనసుల్లో దిగిపోతాయి. వాటి వలన మెదడుకు పట్టిన త్రుప్పు కరిగిపోతుంది. నిదర్శనలతో కూడిన తేజస్సుతో వారి ముఖము వెలుగొందేది. వారు ప్రమాణ భరిత రీతిలో ప్రసంగాలు చేసేవారు. ఎవరైన వారితో పోటి పడినచో అతడు ఒక ఓటమి కల్గిన వ్యక్తి వలే వారిని క్షమాపణలు కోరవలసి వస్తుంది. వారు అన్ని విశిష్టతలలో, స్పష్టత, వివరణలతో కూడిన భాషా ప్రావిణ్యులు. వారి సంపూర్ణతను వ్యతిరేకించువారు, ఒక అశ్లీల మార్గమును ఎంచుకున్న వారగుదురు. " (సిర్రుల్ ఖిలాఫా ఉర్దు అనువాదం, పుట 108-110, రుహానీ ఖజాయిన్ సంపుటి 8, పుట 358).

మరల హజ్రత్ అలీ స్థానము, ఖిలాఫత్ విధానంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు:

"హజ్రత్ అలీ సత్యాన్వేషకులకు నమ్మకస్థానం, దానకర్తలకు అసాధారణ ఉదాహరణ, దైవ దాసుల కొరకు దైవ నిదర్శం, వారు తమ కాలపు ప్రజలలో అందరి కన్న ఉత్తములు, వివిధ దేశాలను ప్రకాశింప జేయుటకు దైవతేజస్సు గలవారు. కాని వారి ఖిలాఫత్ కాలం మాత్రం శాంతి, సామరస్యలతో కూడిన కాలం కాదు. అల్లరులు, అలజడులు, పరస్పర దాడులతో కూడిన కాలం అది. ప్రజలు వారి మరియు అబ్నే అబీ సుఫ్యాన్‌ల ఖిలాఫత్ కాలంను గూర్చి భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తుంటారు. వారి ఇరువురి వలన ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ప్రజలు ఆశ్చర్యంతో కళ్ళు ఆర్పకుండా చేసేవారు. కొందరు వారి ఇరువురిని ఆకాశంలో ఉన్నటువంటి పుర్ఖద్ అనే రెండు నక్షత్రాల మాదిరిగా చూసేవారు. వారి ఇరువురికి సమానమైన స్థానంను కల్పించేవారు. కాని వాస్తవమేమనగా సత్యం అలీ ముర్తజాతో ఉండేది. వారి కాలంలో ఎవరైతే వారితోనే యుద్ధం చేశారో వారు ద్రోహులుగా, తిరుగుబాటు దారులుగా మిగిలిపోయారు." (సిర్రుల్ ఖిలాఫా ఉర్దూ అనువాదం, పుట 95-96).

మరల నలుగురు ఖులఫాయే రాషిదీన్‌లు ఇస్లాం మరియు పవిత్ర ఖుర్‌ఆన్ సంరక్షణ విషయంలో, ఆ న్యాసమును చెల్లించు విషయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా అన్నారు: "హజ్రత్ సిద్దీఖ్-ఏ-అక్బర్ రజియల్లాహు తాలా అన్‌హ్, హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజియల్లాహు తాలా అన్‌హ్, హజ్రత్ జున్నూరైన్ అనగా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు మరియు హజ్రత్ అలీ ముర్తజా రజియల్లాహు అన్‌హు వీరందరు నిజానికి ధార్మిక స్థూపాల వంటివారు. అబూబకర్ రజియల్లాహు అన్‌హు ఇస్లాం కొరకు రెండవ ఆదామ్ వంటివారు. అదే విధముగా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ మరియు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ అన్‌హుమాలు ధార్మికతలో సత్యవంతులు, న్యాసులు కానిచో పవిత్ర ఖుర్‌ఆన్‌లోని సూక్తులను దైవ సూక్తులుగా భావించుటలో ఖచ్చితముగా మనకు సమస్యలు ఎదురయ్యేవి." (మక్తూబాతే అహ్మద్ సంపుటి 2, పుట 151, మక్తూబ్ సంఖ్య 2, హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజి గారు)

మరల ఆ నలుగురు ఖలీఫాలను గూర్చి తెలియజేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు:

"దేవుని ప్రమాణం! వారు ఎంత గొప్పవారనగా విశ్వశ్రేయస్సుకరుడైన సల్లల్లాహు అలైహి వసల్లంకు సహాయంను అందించుట కొరకు మరణ మైదానంలో కూడ వారు నిలకడగా ఉండేవారు. దేవుని ప్రీతి కొరకు వారు తమ తల్లితండ్రులను, కుమారులను వదిలి వేశారు, ఆపై వారిని పదునైన ఖడ్గాలతో ముక్కలు ముక్కలు చేశారు. తమ ప్రియనేస్తాలతో యుద్ధం చేశారు. వారి తలలను నరికారు. ఆపై దైవ మార్గములో తమ పవిత్రమైన సంపదను, ప్రాణాలను అర్పించారు. అయినా కూడ వారు తమ సత్కార్యములను తక్కువగా భావించి ఎంతో సిగ్గుపడేవారు. తాము సత్కార్యములు చేశామని ఏనాడు గర్వించ లేదు. వారి కన్నులు ఏనాడు తృప్తిగా నిద్రించలేదు. అనగా ఏనాడు కంటి నిండా నిద్రించలేదు. కేవలం తమ అలసటను తీర్చుకొనుటకు శరీర హక్కును నెరవేర్చడం కోసం కొద్ది సమయమే నిద్రించేవారు. పైగా వారు సౌకర్యాలను ఆశించేవారు కాదు. అలాంటప్పుడు వారు దౌర్జన్యం చేశారని, ధనమును దొంగిలించారని, న్యాయం చేయలేదని, బాధలకు, కష్టాలకు గురి చేసేవారని మీరెలా చెప్పగలరు?. వారికి ఎలాంటి మనోవాంచలు కూడ లేకుండెను అనే విషయం కూడ నిరూపితమైంది. ఎల్లప్పుడు వారు దైవ ఆస్థానంలో మోకరిల్లుతూ ఉండేవారు. వారు దైవత్వంలో మునిగి తేలినవారు."

(సిర్రుల్ ఖిలాఫా, ఉర్దూ అనువాదం, పుట 32, రూహానీ ఖజాయిన్ సంపుటి 8, పుట 328).

ఆ నలుగురు ఖలీఫాలను గూర్చిన ఈ పరిజ్ఞానాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఈ విధముగా అందించారు. ఇదే వారి స్థానము. ఆ మహాత్ములకు ప్రతి ముసల్మానుడు ఈ స్థానాన్ని కేటాయించినప్పుడే వారు స్వచ్ఛమైన ముసల్మానులు అనబడుతారు. పరస్పర భేదాభిప్రాయాలను వీడనాడి ఒకే సమాజంగా మారగలరు. అలా కానిచో మన భేదాభిప్రాయాలు ఇస్లాంకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేవు. కాని శత్రువులు తప్పకుండా ఈ విభేదాల వలన ప్రయోజనంను పొందుతారు. ప్రస్తుతం ప్రయోజనం పొందుతున్నారు. నేడు మనకు ఈ దృశ్యాలే కనిపిస్తున్నాయి. కావున నేటి కాలంలో ఇస్లాంకు సేవచేయు భాగ్యము ఏదైన ఉన్నచో, ఇస్లాంను కాపాడుకోవాలనే ఆలోచన ఉన్నచో ఈ యోధుడితో ముడిపడి ఉండడంతోనే సాధ్యమవుతుంది. పై కార్యం కొరకే అల్లాహ్ తాలా ఈ యోధుడిని నేటి కాలంలో అవతరింపజేశాడు.

నేను ముందుగా తెల్పినట్లుగా ప్రస్తుతం మనం మొహర్రం మాసంలో ఉన్నాము. రేపు లేదా ఎల్లుండి మొహర్రపు మాసపు 10వ రోజు. ఈ రోజున హజ్రత్ హుస్సైన్ అమరత్వంను పురస్కరించుకొని షియ్యా వర్గీయులు తమ భావాలను వ్యక్తపరుస్తూంటారు. హజ్రత్ హుస్సైన్ ను అమరులు చేసిన విధానం నిశ్చయముగా దౌర్జన్య పూరితమైనదే. ఆ ఉద్రేకభావాలను నేడు షియ్యా వారు వెల్లడిస్తూంటారు. హజ్రత్ హుస్సైన్ మరియు హజ్రత్ అలీ ల విషయంలో షియ్యా వర్గీయుల భావాలు సాధారణ రోజులలో కూడ ఇలాగే ఉంటాయి. షియ్యా వర్గీయులు మనకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు, లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి జమాఅత్ సభ్యులకు ప్రవక్త కుటుంబీకుల స్థానము విలువ తెలియదని భావిస్తుంటారు. ఈ తప్పుడు అభిప్రాయాన్ని అహ్మదియ్య జమాఅత్ సభ్యులు ఎల్లప్పుడూ దూరం చేయుటకు ప్రయత్నిస్తూనే ఉంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్‌హ్‌ను గూర్చి ప్రస్తావించిన విషయాలు, కొన్నింటిని ఇప్పుడే మీ ముందు చదివి వినిపించాను. వాటి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దృష్టిలో హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హ్‌కు ఎలాంటి స్థానము, గౌరవము ఉండేదో అర్థమవుతుంది. కాని ఈ అభిప్రాయాలతో పాటు మిగిలిన ముగ్గురు ఖలీఫాలు కూడ ఉన్నత స్థాయి కల్గినవారే అనే విషయాన్ని విశ్వసిస్తూ ఉంటాము. మొత్తానికి నేను ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి రచనలలో నుండి, ఉపదేశాలలో నుండి వారి (అ) దృష్టిలో ప్రవక్త కుటుంబీకులకు ఎంత గొప్ప స్థాయి ఉండేదో తెల్పునట్టి కొన్ని ఆధారాలను , మరియు వారు (అ) జమాఅత్ సభ్యులను ఉద్దేశిస్తూ చేసిన ఉపదేశాలను

మీ ముందు ప్రస్తావించుతాను:

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనలలో ఒకటైన సిర్రుల్ ఖిలాఫాలో హజ్రత్ అలీ మరియు వారి కుటుంబ సభ్యులను గూర్చి, ప్రవక్త కుటుంబీకులను గూర్చి ఈ విధముగా లిఖించారు. హజ్రత్ అలీ గారిని గూర్చి ఈవిధముగా వ్రాసారు: ''వారు నిరాశ్రయులు, బాధితులను చేరదీయమని సూచించేవారు, సంపాదన లేనివారికి, దుర్భర స్థితిలో ఉన్నవారికి అన్నం తినిపించమని ప్రోత్సహించేవారు. వారు అల్లాహ్ ప్రీతిపాత్రులకు అర్హులైన వారిలో ఒకరు. వారు దైవజనులే కాకుండా దైవ గ్రంథపు విజ్ఞానాన్ని రంగరించుకొని సేవించిన వారి పూర్వికులలో ఒకరు. పవిత్ర ఖుర్ఆన్ పరిజ్ఞానం కూడ వారికి బాగుగా తెలుసు. ఆ పరిజ్ఞానంలో ప్రగతి సాధించిన వారు. వారికి పవిత్ర ఖుర్ఆన్ బోధనలు, అవగాహనలలో ఒక మహత్యపు జ్ఞానాన్ని అందించబడింది. మరల వారిట్లు తెల్పినారు: నేను వారిని మెలుకవ స్థితిలోనే చూశాను. అనగా మెలుకవ స్థితిలోనే హజ్రత్ అలీని కలిసారు. దైవ స్వప్నంలో గాని కలలో గాని కాదు. మరల ఆస్థితిలోనే వారు అనగా హజ్రత్ అలీ రజి గారు గోప్యతల ఆంతర్యమును ఎరిగిన ఆ దైవ గ్రంథపు విశ్లేషణను నాకు నేర్పించారు. ఆపై ఇది నా విశ్లేషణ. దీనిని ఇక నీకు అప్పగిస్తున్నాను. దీనిని నీకు అప్పగిస్తున్నందుకు మీకు శుభాకాంక్షాలు అని తెలిపారు. అప్పుడు నేను నా చేతిని ముందుకు కదిలించాను. ఆ విశ్లేషణను తీసుకున్నాను. ఆపై నేను సర్వ శక్తి సామార్థ్యములను అనుగ్రహించు నట్టి ఆ దైవానికి కృతజ్ఞతలు తెలిపాను. నేను వారిని అనగా హజ్రత్ అలీ రజిని మానవతత్వానికి అనుగుణముగా, మానవ జాతిలో పటిష్టముగా, సమభావన, సమన్యాయపు స్వభావం గలవారిగా , తేజస్సు గల వారిగా గుర్తించాను. వారు నాతో ఎంతో ప్రేమాగా, ఆప్యాయతతో కలిసారని నేను ప్రమాణ పూర్వకముగా తెల్పుచున్నాను. వారికి నా గురించి, నా సిద్ధాంతము గురించి తెలుసు అనే విషయం నా మనస్సులో వేయబడింది. నేను నా సిద్ధాంతంలో, నా వ్యవహారంలో షియా వర్గీయులను విభేదిస్తున్నాను అనే విషయం కూడ వారికి తెలుసు. అయినను వారు ఎలాంటి అయిష్టతను గాని, అసహనాన్ని గాని వ్యక్త పర్చలేదు. అలా అని వారు నా నుండి దూరంగా వెళ్ళిపోలేదు. వారు నన్ను కలిసారు. స్వచ్ఛమైన ప్రేమను పంచువారి వలే నన్ను అభిమానించారు. వారు స్వచ్ఛమైన, తేటతెల్లనైన మనస్సును కల్గిన వారి వలే నాపై అభిమానంను కురిపించారు. వారితో పాటు కేవలం హుస్సైన్ రజి యే గాకుండా, హసన్ రజి మరియు హుస్సైన్ రజిలతో పాటు సయ్యదుర్రుసుల్ ఖాతమున్నబియ్యీన్ (స) కూడ ఉన్నారు. వారితో పాటు ఎంతో పవిత్రమైన, సుందరమైన, స్వచ్ఛమైన, విలువలు గల, శుభప్రదమైన, పావనమైన, గౌరవప్రదమైన, మర్యాదించబడు, అంతర్గత, బహార్గత తేజోమయ ప్రతీక, యవ్వనప్రాయ మహిళా మూర్తి కూడ ఉన్నారు. వారు ఎంతో బాధతో ఉన్నారు. కాని వారు ఆ బాధను బహిర్గతం చేయకుండా దాచిపెట్టారు. వారే హజ్రత్ ఫాతిమాతు జుహరహ్ అని నాకు తెలుపబడింది. వారు నా వద్దకు ఆప్యాయతతో వచ్చారు. వారు కూర్చొని ఉన్నారు. నేను పసివాడిలా పడుకొని ఉన్నాను. వారు నా తలను తమ ఒడిలో పెట్టుకొని తల్లివలే ప్రేమను పంచారు. నా బాధల వలన వారు బాధపడడం లేదు. దు:ఖిచడం లేదు. పిల్లలు బాధపడుతున్న సమయంలో తల్లి దండ్రులు ప్రేమాభిమానాలను, ఆప్యాయతలను కురిపించినట్లుగా నాపై కురిపించారు.

ఈ కథనముపై చెడు భావాలు కల్గిన మౌల్వీలు హజ్రత్ ఫాతిమా రజి తమ ఒడిలో (తొడపై) నా తలను పెట్టుకున్నారని వారు తమ రచనలలో వ్రాసారు అని ఆరోపణలు చేస్తూంటారు. వాస్తవానికి ఇది ఒక తల్లి తన బిడ్డ పట్ల చూపించునట్టి ప్రేమ మాత్రమే. కాని ఆ చెడు భావాలు కల్గిన వారు మరియు వారిని అనుసరించు సాధారణ ముస్లింలు మాత్రం ఈ కథనము హజ్రత్ ఫాతిమాతు జ్జుహ్రహ్ గారిని నవూజూ బిల్లాహ్ కించపర్చినట్లుగా భావిస్తుంటారు. వాస్తవానికి వారు ఎంతో గౌరవానిస్తూ వ్రాసారు. ఈ విషయం తరువాత పుటలలో గలదు. వారు నా పట్ల ఒక తల్లిగా వ్యవహరించారని వ్రాసారు:

మొత్తానికి మరల వారు ఇలా వ్రాసారు: మరల నాకు ఇలా తెలుపడం జరిగింది. ధార్మిక పరంగా నేను వారికి అనగా హజ్రత్ ఫాతిమాతు జ్జుహ్రహ్ గారి దృష్టిలో ఒక కుమారుడి స్థానంను కల్గిన వాడిని. అంతేగాకా వారు నా విషయంలో ఎందుకు బాధపడుతున్నారనగా నేను వారి కుమారుడిని అయినందున నేను నా జాతి వారితో, నా దేశ ప్రజలతో అన్యమతస్తులతో బాధలు ఎదుర్కొవలసి వస్తుందని, నా కుమారుడు ఈ బాధలను భరించాలి అని వారు గ్రహించినట్లు నా మనస్సులో వేయబడింది. ఆ తరువాత హసన్ రజి, హుస్సైన్ రజి ఇరువురు నా వద్దకు వచ్చారు. తమ సోదరుడి వలే నన్ను ఆప్యాయతతో పలకిరించారు. సానుభూతితో నన్ను ఆలింగనం చేసుకున్నారు. ఈ దృశ్యాలు మహత్వమైన స్వప్న రూపంలో నా బహిర్గత కన్నులతో చూశాను. ఇది చూసి కూడ చాలా సంవత్సరాలు గడిచాయి. అలా నాకు హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ హుస్సైన్ రజిలతో ఒక తీయనైన అనుబంధము గలదు. ఈ అనుబంధాన్ని తూర్పుపడమరలకు ఆధిపతి అయినా అల్లాహ్ తాలాకు తప్ప మరెవరికి కూడ తెలియదు. నేను హజ్రత్ అలీని మరియు వారి ఇరువురు కుమారులను అమితముగా గౌరవిస్తుంటాను. వారిని ద్వేషించే వారిని నేను కూడ ద్వేషిస్తాను. అంతేగాని నేను బాహ్యాశక్తి సామార్థ్యాలను ప్రదర్శించు వాడిని కాదు. అల్లాహ్ తాలా నాకు తెల్పిన విషయాలను వదిలి వేయడం నాకు సాధ్యం కాదు. అంతకు మించి నేను హద్దులు మీరిన వాడిని ఏ మాత్రం కాదు. (సిర్రుల్ ఖిలాఫా, ఉర్దూ అనువాదం పుట 110-112).

మరల ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఇమామ్ హుసేన్ రజియల్లాహు అన్హు గురించి నేను వ్రాసిన లేదా హజ్రత్ ఈసా అలైహిస్సలాం గురించి వ్రాసిన ఈ ఖసీదహ్ (ప్రశంసా పద్యము) మానవ సృష్టి కాదు. ఇది అల్లాహ్ తఆలా తరపున నాకు తెలుపబడెను. సంపూర్ణులు, సత్కార్యులను దూషించిన వ్యక్తే దుష్టుడు. హుసేన్ రజి లేదా హజ్రత్ ఈసా (అ)వంటి సత్కార్యుణ్ణి దూషించిన వాడు ఒక్క రాత్రి కూడ బ్రతకలేడని నేను నమ్ముచున్నాను. నా మిత్రుని శత్రువు నా శత్రువు అనే దైవ హెచ్చరిక అతణ్ణి తక్షణమే శిక్షించును. ఆకాశ వివేకములను అర్థము చేసుకున్న, దైవ కార్యములను గ్రహించిన వ్యక్తి శుభకరమైన వ్యక్తి."

(ఏజాజ్ అహ్మదీ, అనుబంధం నుజూలే మసీహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 149).

వారు తెలిపిన ఈ హదీసు భావమేమనగా నా స్నేహితునితో శత్రుత్వము చేసిన వ్యక్తితో నేను యుద్ధము ప్రకటించితిని. ఆ హదీసు ఇట్లు గలదు. مَنْ عَادَ لِي وَلِيًّا فَقَدْ آذَنْتُهُ بِالْحَرْبِ (సహి బుఖారి, కితాబుల్ రిఖాబ్, బాబ్ అత్తవాజీఉ హదీస్ 6502) ఒకరి పట్ల ప్రేమను ప్రకటించినప్పుడు, ఈ ప్రేమ ఒక వ్యక్తిగత సమావేశములో చెప్పినప్పుడు ఈ ప్రేమ నిశ్చయముగా అతని హృదయపూర్వక పిలుపు అగును. పవిత్రమైన వ్యక్తి, అల్లాహ్ తఆలా ఒకరికి గొప్ప స్థానము అందించినప్పుడు అతని ప్రతి పదము అతని హృదయ పిలుపు అగును. ఈ విషయమును వారు కేవలం ఇంట్లో కూర్చొని మాత్రమే చెప్తున్నారా అనే విషయమును విమర్శకుడు చూడవలెను. వారు కేవలం రచనలు లేదా

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: Darga sb, jamat AhmadiyyaVizag (A.P)

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)

ప్రవచనములు లేదా సమావేశములలో మాత్రమే వారు ప్రకటించ లేదు. హజ్రత్ ఇమామ్ హుసేన్ రజి లేదా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వంశము గురించి బాహ్యారూపములో మాత్రమే ప్రేమను ప్రకటించ లేదు. ఇంట్లోని సమావేశములో పిల్లలతో కూర్చొని ఇటువంటి భావాలను వ్యక్తపరచినారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపారు: "రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్న ఈ ప్రేమ వల్లనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వారి కుటుంబముతో, వారి అనుచరులతో అమితమైన ప్రేమ ఉండేది. ఒకసారి ముహర్రమ్ నెలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ తోటలో ఒక మంచంపై పడుకొని ఉన్నారు, అప్పుడు మా సోదరి.ముబారకహ్ బేగంను, మా సోదలరులలో అందరి కంటే చిన్న సోదరుడు అయిన కీ॥ శే॥ ముబారక్ అహ్మద్‌ను తమ దగ్గరికి పిలుపించుకొని ఇట్లన్నారు: రండి నేను మీకు ముహర్రమ్ కథను వినిపిస్తాను. అనంతరం వారు ఎంతో దుఃఖముతో హజ్రత్ ఇమామ్ హుసేన్ రజియల్లాహు అన్‌హు అమరులైన సంఘటనలను వినిపించారు. వారీ సంఘటనలను వినిపిస్తున్నప్పుడు వారి కళ్ళ నుండి కన్నీరు కారుచుండెను. వారు తమ వ్రేళ్ళతో తమ కన్నీరును తుడుచుకుంటున్నారు. ఈ బాధాకరమైన కథను ముగించిన తర్వాత వారు చాలా దుఃఖముతో ఇట్లనిరి. దుష్టుడైన యజీద్ మన నబీయే కరీం మనుమనిపై ఇటువంటి దౌర్జన్యము చేశాడు. కాని అల్లాహ్ తఆలా కూడ అట్టి క్రూరులను త్వరగా శిక్షించాడు. అప్పుడు వారొక విచిత్రమైన స్థితిలో ఉన్నారు. తమ యజమాని మనుమని బాధాకరమైన అమరత్వమును తలచుకొంటు వారి హృదయము చాలా వ్యాకులతో నిండియుండెను. వారికి పవిత్ర ప్రవక్త సల్లంతో వున్న ప్రేమ వలనే వారు ఇలాంటి ఉద్వేగ స్థితులకు గురైనారు. " (సీరతు తయ్యబ, సేకరణ: హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు, పుట 36-37).

ఈ విషయము గురించి స్వయంగా హజ్రత్ నవాబ్ ముబారకహ్ బేగం గారిట్లు తెలిపారు. అనగా ఇదే సంఘటనను ఒక చోట ఇట్లు చెప్పారు. ఎందుకనగా వారితోనే ఈ సంఘటన జరిగెను. వారు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక మంచంపై పడుకొని వుండిరి. నేను, ముబారక్ ఒక తాంబేలను వారికి చూపించుటకు తీసుకొచ్చితిమి. దానిని వారు పట్టుకొని, ప్రక్కకు పెట్టి ఇట్లనిరి. నేను మీకు ముహర్రమ్ గురించి కథను వినిపిస్తాను. కావున మేమిద్దరం వారి వద్ద కూర్చొంటిమి. అప్పుడు ముహర్రమం మొదటి దశకం గడుస్తుండెను. వారు హజ్రత్ ఇమామ్ హుసేన్ రజియల్లాహు అన్‌హు అమరులైన సంఘటనలను వినిపించడం మొదలు పెట్టిరి. ఇంకా ఇట్లనిరి. వారు మన ప్రియమైన ప్రవక్త మనుమలు. వారిని దాంబికులు, క్రూరులు ఆకలి, దప్పికతో అలమటిస్తుండగా కర్‌బలా మైదానములో అమరలను చేశారు. ఇంకా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లన్నారు: ఆ రోజు ఆకాశము ఎఱ్ఱబారినది. 40 రోజుల లోపు ఆయా దాంబికులు, క్రూరులను అల్లాహ్ తఆలా ప్రకోపము పట్టుకొనెను. ఒకడు కుష్టు రోగముతో మరణించెను. వివిధ వ్యక్తులు విభిన్న శిక్షలకు గురైనారు. యజీద్‌ను దుష్టుడైన యజీద్ అని పిలుచుకోసాగిరి. చాలా పెద్ద పెద్ద సంఘటనలను వారు (అ)వినిపించారు. అప్పుడు వారు దుఃఖ సాగరములో మునిగి పోయారు. కన్నీరు కారుతుండెను. వాటిని తమ చూపుడు వ్రేలుతో తుడుచుకున్నారు.

(సేకరణ తహరీరాతే ముబారక రచయిత హజ్రత్ సయ్యద్ నవాబ్ ముబారక భేగం గారు, పుట 222)

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
| --- | --- |

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

ఈ హింసాత్మక కథను మానవుడు విన్నప్పుడు అతని రోమాలు నిక్కబొడుసుకుంటాయి. శత్రువు విజయము సాధించినప్పుడు హజ్రత్ ఇమామ్ హుసేన్ రజి తమ గుర్రపు ముఖమును ఫరాత్ నది వైపు త్రిప్పుకొన్నారు. కాని వారి దారిని అడ్డుకొని, ఒక వ్యక్తి వారిపై ఒక బాణము విసిరెను. అది వచ్చి వారి గడ్డానికి తాకినది. కావున చాలా లోతైన గట్టి గాయమైనది. అనంతరం ఆయా క్రూరులు మరిన్ని దాడులు చేశారు. ఇలా వారిపై దాడి చేసి వారిని అమరులుగా చేసిరి. కథకుడు ఇట్లు తెలిపెను. అమరులు కాక ముందు వారిట్లన్నట్లు నేను విన్నాను. అల్లాహ్ ప్రమాణముగా నా తర్వాత మీరు ఏ వ్యక్తిని హత్య చేయరు. అనగా అతని హత్య వలన నా హత్య కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా మీపై తమ కోపమును వ్యక్త పరచడు. ఇంకా హజ్రత్ ఇమామ్ హుసేన్ రజి ఇట్లనిరి. అల్లాహ్ తఆలా మిమ్ములను అవమానపరచి, నాకు గౌరవము ఇచ్చునట్లు నేను చూస్తున్నాను. నా ప్రతీకారము మీతో మీరు ఆశ్చర్యపడునట్లు తీసుకొనును. ఆయా క్రూరులు ఇమాం హుస్సేన్ రజి మరియు వారి కుటుంబ సభ్యులతో ఎలా వ్యవహరించారో చూడండి. వారిని అమరుడిని చేశారు. అమరుడిగా చేసిన తర్వాత వారి గుడారములను దోచుకొన్నారు. మహిళల తలల నుండి చున్నీలు తొలగించారు. అమరులను చేసిన తర్వాత వారి భౌతికకాయంపై నుండి ఎవడు గుర్రము నడుపుతాడని వారి సైన్యాధికారి అడిగెను. వారి భౌతికకాయం క్రింద పడి వుండెను. పది గుర్రములు సిద్ధమైనవి. వాటిని నడిపించి వారి భౌతికకాయమును తొక్కించారు. వారి నడుము ఎములకను. ప్రక్కటెముకలను ముక్కలు ముక్కలుగా విరగొట్టారు. ఒక కథనము ప్రకారము హజ్రత్ ఇమామ్ హుస్సైన్ రజి శరీరముపై 33 బర్ఛీల గాయములు, 43 ఖడ్గ గాయములే గాక బాణములతో కూడ గాయములు తగిలినట్లు గలదు. అనంతరం వారి తల నరికి గవర్నర్‌కు పంపబడెను. అతడు ఈ తలను కూఫాలో వేలాడదీసెను. (తారీఖే తిబ్రీ, సంపుటి4, పుట 253, 257, 260, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2003) ( తారీఖే ఇస్లాం భాగం 2, పుట 76, రచయిత అక్బర్ షా నజీబ్ ఆబాది, నఫీస్ అఖాడమీ, ఉర్దూ బాజార్ కరాచి 1998).

హద్దులు మీరిన హింస. అతి దుష్టుడైన శత్రువు కూడ ఇలా చేయడు. నేను దీనిని సంక్షిప్తంగా తెలిపినాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సంఘటనను వినిపిస్తున్నప్పుడు దుఃఖము వలన వారి కన్నుల నుండి కన్నీరు వరుసగా కారుచుండెను. కావున మేము ప్రవక్త సల్లం కుటుంబమును ప్రేమించమని లేదా ప్రేమను అర్థము చేసుకోమని వీరెలా అనగలరు. నవూజుబిల్లాహ్. హజ్రత్ ఇమామ్ హుసేన్ రజి గురించి తప్పుడు మాటలు మాట్లాడినట్లు వారికి తెలిసినప్పుడు ఒక సందర్భమున వారు జమాఅత్‌ను గట్టిగా ఇట్లు ఆదేశించారు. వారిట్లు తెలిపారు. ఒక వ్యక్తి కార్డు వలన అనగా ఒక పోస్టు కార్డు ద్వారా నాకిట్లు తెలిసినది. తమను తాము నా జమాఅత్ సభ్యులుగా చెప్పుకొను కొందరు అవివేకులు హజ్రత్ ఇమామ్ హుసేన్ రజి గురించి తప్పుగా మాట్లాడారని అనగా వర్తమాన ఖలీఫా బైఅత్ చేయనందుకు వారు తిరుగుబాటులని, యజీద్ సత్యముపై వుండెనని అన్నట్లు నాకు తెలిసినది. నవూజుబిల్లాహ్. అసత్యులపై దైవ శాపము పడుగాక! నా జమాఅత్‌లోని సత్కార్యుల నోట ఇటువంటి దుష్టమైన మాటలు వెలువడినట్లు నాకు నమ్మకం లేదు. దీనికి తోడు అధికులైన షియాలు తమ రోధన, ఆగ్రహములో నన్ను కూడ చేర్చుకున్నట్లు వున్నారు. కావున ఒక మూర్ఖుని మాటలకు బదులుగా మూర్ఖుడు అన్న మాటలివి కావచ్చును. ఒక క్రైస్తవుడు హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దుర్భాషలాడినప్పుడు కొందరు మూర్ఖులైన ముస్లిములు హజ్రత్ ఈసా అలైహిస్సలాం గురించి కఠిన పదాలు మాట్లాడుతారు. ఏది ఏమైనప్పటికి నేను ఈ కరపత్రము ద్వారా నా జమాఅత్‌నకు తెలుపునదేమనగా యజీద్ ఒక అపవిత్ర భూ కీటకము, క్రూరుడని మేము విశ్వసిస్తాము. ఒక వ్యక్తి విశ్వాసుడు అనబడుటకు కావలసిన లక్షణాలు అతనిలో లేకుండెను. విశ్వాసుడు అనబడుట అంత సులభమైన విషయము కాదు. అల్లాహ్ తఆలా ఇటువంటి వ్యక్తుల గురించి ఇట్లన్నాడు. قَالَتِ الْأَعْرَابُ آمَنَّا قُل لَّمْ تُؤْمِنُوا وَلَٰكِن قُولُوا أَسْلَمْنَا (అల్ హుజ్‌రాత్:15) అనగా ఎవరి కర్మలు వారి విశ్వాసముపై సాక్ష్యమిచ్చునో వారే విశ్వాసులు.

వారి హృదయముపై విశ్వాసము వ్రాసి వుండును. వారు తమ అల్లాహ్‌కు, అతని ప్రీతికి అన్నిటికంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. నిష్టాపరతను, కష్టములను అల్లాహ్ తఆలా కొరకు అలవర్చుకుంటారు. అతని ప్రేమలో లీనమై పోతారు. విగ్రహము వలె అల్లాహ్ మార్గములో ఆటంకములు సృష్టించే అనగా అవి ప్రవర్తనపరమైనవి లేదా దుష్కర్మలు లేదా నిర్లక్ష్యము, అలసత్వము అయినను అన్నిటి నుండి తమను తాము దూరముంచుకుంటారు. కాని దురదుష్టుడైన యజీద్‌కు ఇదెక్కడ లభించినది. ప్రాపంచిక ప్రేమ అతనిని అంధునిగా చేసెను. కాని హుసేన్ రజియల్లాహు అన్‌హు పవిత్రుడు, ఇతరులను పవిత్రులుగా మార్చువారు. నిస్సందేహంగా దైవము ఎన్నుకొన్న వారిలో వారొకరు. ఇటువంటి వారిని అల్లాహ్ తఆలా స్వహస్తాలతో పరిశుద్ధము చేస్తాడు. తన ప్రేమతో పూరిస్తాడు. నిశ్చయముగా వారు స్వర్గములోని నాయకులలో ఒకరు. వారితో ఏమాత్రం కుట్ర పెట్టుకొన్నను విశ్వాసము అంతమైపోవును. ఈ ఇమామ్ నిష్టాపరత, దైవ ప్రేమ, సహనము, నిలకడ, పవిత్రత, ప్రార్థనలో వారు మన కొరకు ఆదర్శమూర్తి. అతనికి లభించిన మార్గదర్శనమును మనము అచరించవలెను. అతని శత్రువుని హృదయము వినాశనమయ్యేను. ఆచరణాత్మకంగా వారి ప్రేమను వ్యక్తపరచిన హృదయము సఫలమగును. ఒక పరిశుభ్రమైన అద్దములో ఒక అందమైన ముఖము వున్నట్లే అతని విశ్వాసము, ప్రవర్తనలు, ధైర్యము, నిష్టాపరత, నిలకడ, దైవ ప్రేమ వంటి చిత్రములన్ని వారిలో లీనమై పోయినవి. వీరు ప్రాపంచిక కనులకు తెలియకుండా దాగి వున్నారు. వారిలో చేరినవారికే వారి గౌరవము తెలుసు. ప్రాపంచిక కన్ను వారిని గుర్తించలేదు. ఎందుకనగా వారు ప్రపంచము నుండి చాలా దూరమున్నారు. హుసేన్ రజి అమరత్వమునకు కారణము ఇదే. ఎందుకనగా వారు గుర్తించబడ లేదు. ప్రపంచము తన కాలములో ఎన్నడు ఒక పవిత్రుణ్ణి, సత్కార్యుణ్ణి ప్రేమించింది? అని హుసేన్ రజిను ప్రేమించును?. సారాంశమేమనగా హుసేన్ రజియల్లాహు అన్‌హును అవమానపర్చుట అనే విషయము ఎంతో నీచమైనది, దురదుష్టకరమైనది, అవిశ్వాసముతో కూడినది. హుసేన్ గురించి లేదా పవిత్రులలోని మరో సత్కార్యుణ్ణి అవమానపర్చినచో లేదా అమర్యాదతో కూడిన మాటలు తమ నోటితో మాట్లాడినచో అతని విశ్వాసము వృథా అయిపోవును. అల్లాహ్ తఆలా ఎన్నుకొనిన వారిని, ప్రియులకు శత్రువులుగా మారిన వారికి అల్లాహ్ తఆలా కూడ శత్రువుగా మారుతాడు. (ముజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 2, పుట 653-654, ఇష్తిహార్ సంఖ్య 270, తబ్లీఘ్ హఖ్, ప్రచురణ రబ్వా)

ఇదంతా మనము విన్న తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబముతో ప్రేమ లేదని మనము ఎలా ఆలోచించగలము?. వారికి వున్నటువంటి ప్రేమ పూర్వక భావము మరొకరికి లేదు. ఇదే విషయమును వారు (అ) పైన తెలిపారు. అంతేగాకా షియాలు హద్దులు మారిన వాస్తవ విషయములను కూడ వారు తెలిపారు. సున్నీలు పొరపాటుకు గురైన చోట వారు కూడ తమను తాము సంస్కరించుకోవలెనని సూచించారు. హకమ్ (అధికారి), అదల్ (న్యాయమూర్తి) పని ఇదే. ఇస్లాం నిజమైన బోధనను వ్యాపింపజేయుట, స్థాపించుట అనే పనుల కొరకే అల్లాహ్ తఆలా వారిని పంపారు. అయినను ఈ రెండు పెద్ద వర్గములే అహ్మదీయులను తప్పుబట్టుతాయి. మనలనే హింసకు గురి చేస్తున్నారు. కాని మనము సహనము, స్థిరత్వముతో మనకు అప్పగించిన ఈ పనిని కొనసాగించవలెను. ఇందుకే అనగా ఇస్లాం యదార్థమైన బోధనను ప్రపంచములో వ్యాపింపజేయుటకే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేశాము. కావున హజ్రత్ ఇమామ్ హుసేన్ రజియల్లాహ్ తాలా అన్‌హు చూపించిన ఆదర్శమును మనము గుర్తుంచుకోవలెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తమ ఒక కవిత్వములో ఇట్లనిరి.

وہ تم کو حسین بناتے ہیں اور آپ یزیدی بنتے ہیں
یہ کیا ہی سستا سودا ہے دشمن کو تیر چلانے دو

అనగా వారు మిమ్ములను హుసేన్‌గా చేస్తారు కాని తామ యజీద్‌గా మారుతారు.

ఇదెంతటి చవకైన వ్యాపారము, శత్రువును బాణము విసరనివ్వండి.

(కలామే మహ్మూద్, పుట 154)

ఈ సారి మన త్యాగములు నిష్ఫలము కావు. ఇన్‌షాఅల్లాహ్. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. ఇప్పుడు ఫలితములు అనగా నాకు హుసేన్ రజితో ఒక రకమైన సంబంధమున్నది. కాని ఫలితము అప్పటి వలె వెలువడదు. ఈ సారి ఫలితము తారుమారగును. ఈ సారి విజయము లభించునని దైవ నిర్ణయము గలదు. ఈ సారి హుసేన్ రజి వంటి లక్షణములున్న వారు విజయము పొందుదురు. అనగా బాహ్య విజయము కూడ. శత్రువు అపజయమును, పరాజితుడగును. (సేకరణ: అల్ ఫజల్ ఇంటర్నేషనల్ డిసంబర్ 31, 2010, ఖుత్బా జుమా డిసంబర్ 10, 2010, పుట 8) (సేకరణ: ఖుత్బాతే మస్రూర్, సంపుటి 8, పుట 635-636)

నేటి రోజులలో ప్రత్యేకంగా పాకిస్తాన్‌లో మరియు ఇతర దేశములలో కూడ శత్రుత్వము తీవ్రమైనది. కావున ఈ రోజులలో ప్రత్యేకంగా ఈ నెలలో కూడ ఎల్లప్పుడు మనము దుఆల వైపు అధిక శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. దురూద్ షరీఫ్ అధికంగా చదవండి. మనము ఎంత ఎక్కువ అల్లాహ్ తఆలా ఆస్థానములో మొకరిల్లుతామో అంత త్వరలోనే అల్లాహ్ తఆలా మనకు విజయము నొసంగును, సఫలము అందించును. ఈ రోజులలో ప్రత్యేకంగా ఇతర ముస్లిముల కొరకు కూడ దుఆలు చేయండి. ఆయా ముస్లిం వర్గములు ఒకరు మరొకరి తలలు నరుకుటలో నిమగ్నమై వున్నాయి. ఇప్పటి వరకు చరిత్ర చెప్తున్న ప్రకారము ఎక్కడో ఒక చోట ముహర్రమ్ వేడుకలలో లేదా వివిధ ప్రాంతములలో దాడులు జరుగుతాయి. ఇలా అనేకులను ధర్మము పేరున షహీద్ చేస్తున్నారు. అల్లాహ్ తఆలా వీరికి తెలివి తేటలు ప్రసాదించుగాక! ముస్లిములు ఇతర ముస్లిములను హతమామర్చినట్లు కనీసం ఈ సారి ఏ దేశము లేదా ప్రాంతము నుండి వార్తలు రాకుండా వుండుగాక! ఇస్లాం విజయమును అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అందించునేనే విషయము, వాస్తవికతను వీరు అర్థము చేసుకొందురుగాక! ఈ కాలపు ఇమామ్, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేయుటలో మన సఫలము దాగి వున్నదనే విషయమును వీరు గ్రహింతురు గాక! అల్లాహ్ తఆలా వీరిని ఇందుకు అనుగ్రహించుగాక!.

---

నా రాకతో దైవక్రోధ రహస్య ఉద్దేశ్యాలు చాలా కాలంగా రహస్యంగా వుండి నేడు బహిర్గతమైనాయి. అల్లాహ్ ఉపదేశించినట్లుగా పశ్చత్తాపపడువాడు రక్షణ పొందును. ఆపదలు రాకముందు భయపడువాడు కరుణించబడును. నీవు ఈ భూకంపాల నుండి రక్షించబడుదువా? ఉపాయాలతో నిన్ను నీవు రక్షించుకోగలవా? రక్షించుకోలేవు. ఆ రోజు మానవ చర్యలు సమాప్తియగును. అమెరికా వగైరా దేశాలలో భయంకర భూకంపాలు సంభవించాయి మీ దేశం దాని నుండి రక్షించబడునని భావించకుము. అంతకంటే భయంకర విపత్తులు నీకు తలపడుటను నేను చూస్తున్నాను. ఓ ఐరోపా! నీవు కూడ శాంతియతముగా లేవు. ఓ ఆసియా నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ ద్వీపవాసులారా! మీ కల్పిత దేవుడు మీకు సహాయము చేయడు. నేను పట్టణములు కూలుటను చూస్తున్నాను, నివాస స్థానాలు ఎడారులుగా కనిపిస్తున్నాయి. ఆ ఏకేశ్వరుడు కొంత కాలం వరకు సహనం వహించాడు. అతని కళ్ళ ముందు అసహ్యకరమైన పనులు చేయబడ్డాయి. అయినా అతడు సహించాడు, కాని ఇప్పుడు అతడు కోపంగా తన రూపాన్ని ప్రదర్శించును. ఆ సమయం ఆసన్నమైనదని వినగల్గినవారందరు వినండి. దేవుని శరణసన్నిధిలో అందరిని ప్రోగు చేయుటకు నేను ప్రయత్నించాను. కాని భాగ్యములో వ్రాసిపెట్టినది తప్పక జరిగి తీరును. ఈ దేశానికి కూడ అపద చేరువలో గలదని నేను సత్యప్రవచనం చేస్తున్నాను. నూహ్ కాలం నీ కళ్ళ ముందుండును. లూత్ భూ సంఘటనను నీవు స్వయముగా తిలకింతువు. అల్లాహ్ కోపంగించుటలో సున్నితత్వాన్ని పాటిస్తాడు, పశ్చత్తాపడుము నీవు కరుణించబడుతావు. అల్లాహ్‌ను విడుచువాడు మనిషి కాదు ఒక కీటకముతో సమానం, అతనితో భయపడనివాడు సజీవుడు కాదు నిర్జీవుడు.

(2వ పేజి తరువాత)

....ఒక్కొక్కసారి క్రియాత్మక ఉదాహరణల ద్వారా మానవుడు ప్రభావితుడై సద్గుణమును అలవర్చుకొనును.

మానవుడు స్వాభావికముగా ఉదాహరణలను కోరుకుంటాడు. ఇతరుల పుణ్య కార్యకలాపాల ఫలితాల వలన అతని హృదయంలో పుణ్య కార్యాలోచనలు ప్రేరేపితమగును. అతనిని కూడ అందుకు అనుగుణముగా నడుచుకొనుటకు అవి దోహదపడుతాయి. పరమ పావన సందేశహరుడు కూడ "ఇతరుల సత్కార్యముల నుండి గుణపాఠంను ఆశించు వ్యక్తి నిజముగా అదృష్టవంతుడు." అని సెలవిచ్చెను. ఈ అమూల్యమైన సిద్ధాంతము దృష్ట్యా ఆర్థిక త్యాగాల కొన్ని ఉదాహరణలను "బహుశా ఎవరో ఒకరి హృదయంలో నా భావం ప్రభావం చూపును" అనే నమ్మకం, దుఆతో నేను మీ ముందు ప్రస్తావించెదను.

మొదటి శకములోని కొన్ని ఉదాహరణలు:

రండి! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తేజస్సును తమ కన్నులతో వీక్షించు భాగ్యమును పొంది, వారి (స) సాన్నిహిత్యం ద్వారా అనుగ్రహం పొంది, వారు (స) చూపిన మార్గదర్శనమునకు అనుగుణముగా తమ జీవితాలను మలచుకొని వారందరు ఆకాశములోని నక్షత్రముల వలే మిరిమిట్లు గొల్పుచూ కనువిందు చేసే ఆ సహబ రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌ల ఉదాహరాణలతోనే ఈ ఘట్టమును ప్రారంభించెదము. వీరు ఎంతటి అదృష్టవంతులనగా, వీరితో అల్లాహ్ తాలా సంతృప్తి చెందను, వీరు అల్లాహ్ తాలాతో సంతృప్తి చెందిరి. వీరి నడవడికను శాశ్వత మార్గదర్శనమని పరమ పవిత్రుడైన సందేశహరుడు (స) బోధించిరి.

దైవ మార్గములో ఖర్చు చేయు సంఘటనలతో ఇస్లాం చరిత్ర మొత్తము నిండి యున్నది. అనుచర వర్గీయులు ఈ ఇస్లాం బోధనపై ఎంతగా ఆచరించి చూపినారనగా ప్రపంచములోనే వారికి ఉదాహరణలు మరెక్కడ లభించవు. హజ్రత్ ఉమర్ (ర) ఒక యుద్ధసమయంలో తమ నగం ఆస్థిని అప్పగించి నేను అందరి కన్న ఎక్కువ పుణ్యమును సాధించుకున్నాను అని ఆలోచించసాగెను. మరి కొంత సమయంలో హజ్రత్ అబూబకర్ (ర) తన సంపధనంతయు హుజూర్ గారి సన్నిదిలో అప్పగించిరి.

దైవమార్గములో ఖర్చుచేయు విషయంలో ఒకరితో ఒకరు పోటిపడే లక్షణంను అనుచర వర్గీయులు మన ప్రియతమ నాయకులు, ప్రపంచ సంబోధకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నేర్చుకొనిరి. హుజూర్ (స) గారే వారి హృదయాలలో పరిశుద్ధతను కల్పించిరి. అంతేగాకా దైవమార్గంలో అసంఖ్యాకముగా ధనమును త్యాగం చేయు విత్తనమును వారి హృదయాలలో నాటిరి. ఈ విత్తనం ఫలములను అందించినప్పుడు, మరియు దైవమార్గములో ఖర్చు చేయు సంఘటనలు, త్యాగాల స్పూర్తి హుజూర్ (స) దృష్టికి వచ్చినచో వారి (స) శుభప్రదమైన ముఖము ఆనందముతో వెలుగులు జిమ్మినట్లు కనిపించేది. ఒక రైతు తాను వెదజల్లిన విత్తనాలు మెలకెత్తి పచ్చదనంతో నిండియున్నచో ఏ విధముగా ఆనందించునో, అంతకు రెట్టింపుగా వారు (స) ఆనందించేవారు. అందుకు తగిన ఒక ఉదాహరణ మీ ముందు ప్రవేశపెట్టెదను.

హజ్రత్ జరీర్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి కొందరు పేదవారు వచ్చిరి. వారి కాళ్ళకు చెప్పులు లేకుండెను. కప్పుకోవడానికి దుస్తువులు లేకుండెను. వారి పరిస్థితి చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కలత చెందిరి. సహబాలను ప్రోగుచేసి ప్రసంగించిరి. వారి కోసం దాన ధార్మలు చేయమని ప్రోత్సహించిరి. సహబాలు, దీనార్, దిరహం, దుస్తువులు, జొన్నలు, ఖర్జూర పండ్లు మొIIనవి ఆ పేదవారికి దానము చేసిరి. రెండు కుప్పల దుస్తువులు, ధాన్యము ప్రోగు అయినాయి. హజ్రత్ జరీర్ (ర) మరల ఇట్లనిరి: ఈ దృశ్యాన్ని చూసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బంగారపు డాలు మెరిసినట్లు ఆనంద భరితముగా ఉండిరి.

(సహి ముస్లిం, కితాబుజ్జకాత్, బాబ్ అల్ హస్ అలస్సదఖతి)

పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఈ సూక్తి "లన్‌త నాలు బిర్ర అత్తా తున్‌ఫికూ మిమ్మా తుహిబ్బూన్" (ఆలే ఇమ్రాన్ : 93) అనగా "మీకు అత్యంత ప్రీతికరమైన దానిని త్యాగము చేయనంత వరకు మీరు పుణ్యమును ఎన్నడు పొందలేరు." అవతరించిన తరువాత విధేయత గల అనుచరుల (సహబాల) చర్యను ఒక్కసారి వీక్షించండి, వారు తమ అత్యంత ప్రియమైన ప్రతి వస్తువును వారు దైవ మార్గములో ఖర్చు చేయుటకు నిశ్చయించుకున్నారని చూపరులు భావించుకొందురు. మదీన పట్టణంలో అందరికన్న ఎక్కువ తోటలు హజ్రత్ తలహ్ (ర) గారికి ఉండేవి. బైరిహా అనే ఒక తోట వారికి అత్యంత ప్రియమైనది. ఆ తోట మస్జిద్ నబ్వీకి సమీపంలో ఉన్నది. హుజూర్ (స) పదే పదే ఆ తోటకు వెళ్ళేవారు. ఆ తోటలో వీచే చల్లటి గాలి, తీయని మంచినీరును హుజూర్ (స) ఎంతగానో ఇష్టపడేవారు. ఈ సూక్తి అవతరించిన వెంటనే హజ్రత్ అబూ తలహ్ (ర) దైవ మార్గములో ఆ తోటను అంకితం చేసిరి.

హజ్రత్ ఇబ్నే ఉమర్ (ర) ఇలా తెల్పిరి: ఈ సూక్తి అవతరించినప్పుడు నాకు అత్యంత ప్రీతి కరమైన వస్తువు ఏమిటి? అని నేను ఆలోచించసాగాను. రోమ్ దేశానికి చెందిన నా (బానిసరాలు) సేవకురాలిపై నాకు అమితమైన ప్రేమ ఉన్నదని భావించి, వెంటనే నేను ఆ సేవకురాలికి స్వతంత్రమును కల్పించాను.

(హిలతుల్ అవ్‌లియా, సంపుటి 1, పుట 295).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఘటణ కూడ చాలా వింతతో కూడిన విశ్వాసభరితముగా ఉన్నది. ఇది వారి స్వచ్ఛమైన మనోభావానికి పూర్తిగా అద్దం పడుతుంది. ఒకసారి వారు అనారోగ్యమునకు గురి అయ్యిరి. అయినా కూడ వారికి చెప కూర తినాలనే కోరిక అమితముగా కలుగసాగెను. అతి కష్టము మీద ప్రజలు ఒక చెపను పట్టుకొచ్చిరి. వండి వారి ముందు పెట్టిరి. వారు ఒక్క ముక్క కూడ నోటిలో పెట్టక ముదే ఒక యాచకుడు తలుపును తట్టి యాచించసాగెను. వారు వెంటనే చెప కూర మొత్తమును అతనికి ఇచ్చివేసిరి. మీరు చెపల కూర తినండి, ఆ యాచకుడికి మేము డబ్బులు ఇచ్చెదము తద్వారా అతడు తన అవసరములను తీర్చుకొనును అని ప్రజలు వారికి నచ్చజెప్పిరి. అందుకు హజ్రత్ ఉమర్ ప్రస్తుతం ఈ చెపల కూరయే నాకు అన్నింటికన్న ప్రియమైనది. ఇష్టమైనది. కావున దీనినే నేను దాన రూపములో ఇవ్వాలని నిర్ణయించుకున్నానని సమాధానం ఇచ్చిరి. (హిలతుల్ అవ్‌లియా, సంపుటి 1, పుట 297)

హజ్రత్ సల్మాన్ ఫార్సి (ర) మదాయిన్‌కు గవర్నర్‌గా నియమించబడిరి. వారికి కోశగారము నుండి ఐదువేల దిర్‌హమ్‌లు చెల్లించేవారు. వారికి ఆ డబ్బు చెల్లించిన వెంటనే వారు ఆ డబ్బును దైవ మార్గములో ఖర్చు చేసేవారు. ఆపై చాపలు, విసన కర్రలు అల్లి వాటిని విక్రయించి జీవనం కొనసాగించేవారు. (అల్ ఇస్తియాబు 2, పుట 572)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (ర) ఇట్లనిరి: నేను హజ్రత్ ఆయిషా (ర) మరియు హజ్రత్ అస్మా (ర) లను మించిన దానధర్మములు చేయువారిని ఎవరిని చూడలేదు. వారు దానధర్మాలు చేయు విధానం భిన్నముగా ఉండేది. హజ్రత్ ఆయిషా (ర) కొద్ది కొద్దిగా ధనమును ప్రోగు చేసి ఒకేసారి ఆ ధనమును పంచిపెట్టేవారు. కాని హజ్రత్ అస్మా (ర) ఏ వస్తువును కూడ వారు తమ వద్ద నిల్వ చేసుకునేవారు కాదు.

(అల్ అదబుల్ ముఫ్రద్ బాబ్ అస్సఖావత్)

ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలకు దైవ మార్గములో త్యాగాలు చేయమని హితబోధ చేసిరి. ఆ తరువాత

వారు ఇంటికి చేరుకోవడానికి ముందే హ|్రజత్ ఇబ్నే మసుఊద్ (ర) గారి శ్రీమతి హుజూర్ (స) వద్దకు చేరుకొని తన వద్ద గల ఖరీదైన ఆభరణములన్నింటిని దైవమార్గములో అంకితం చేసిరి.

(సహి బుఖారి, కితాబు జకాత్)

ఈ కొన్ని ఉదాహరణలు మీ ముందు ప్రస్తావించాను. వాస్తవమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర దృక్పథం అనుచరులను ఎంతగా ప్రభావిత మొనర్చినదనగా, వారందరు తమలో తాము మైమరిచిపోయిరి.

వారందరు దైవ మార్గములో అర్పించుకోవడం, దైవ మార్గములో ఖర్చు చేయడం వంటి వాటిని ఆచరించి చూపిన విధానాలకు ఉదాహరణలు ఎక్కడా లభించవు.

నేటి కాలములో అట్టి ఉదాహరణలు:–

నేటి ఈ చివరి యుగంలో అది కూడ హ|్రజత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ, స్వచ్ఛమైన అభిమానం గల దాసుని శుభప్రదమైన యుగంగా చెప్పుకోబడుచున్న ఈ యుగంలో, అల్లాహ్ తాలా మనకు జన్మనిచ్చిన ఈ యుగములో, కొన్ని లక్షల మంది ఈ యుగం కోసం ఎదురు చూస్తు ప్రాణాలు విడిచిన ఈ యుగమును చూసు భాగ్యమును మనము పొందినాము. హ|్రజత్ మసీహ్ ఉజ్జమాన్, ఈ యుగపు మహ్ది అనుచరులు కూడ ఇస్లాం మొదటి శకపు అనుచరుల అడుగు జాడలో నడుస్తూ ఎంతటి అంకిత భావాన్ని చూపినారనగా, వారి ప్రియతమ నాయకుడు వారి జీవితములోనే వారికి ఈ శభవార్తను అందించిరి.

ముభారక్ వో జో అబ్ ఈమాన్ లాయా,

సహబాసే మిలా జబ్ ముజ్ కో పాయా.

అనగా నేటి కాలములో విశ్వాసమును తీసుకవచ్చిన వారు ఎంతో అదృష్టవంతులు. వారు నన్ను పొందడం వలన అనచరుల స్థాయికి చేరుకొనిరి.

ఈ అనుచరుల మరియు వారి అనుయాయుల జీవన కాలము ఎంతో దూరమునకు చెందినది కాదు. ఆ అదృష్టవంతులలో కొందరిని చూసే భాగ్యము కూడ మనలో కొందరికి దక్కి ఉంటుంది. మరి కొందరు అనుయాయులు నేటికి మన మధ్యలోనే ఉన్నారు. వారు కూడ అనుచరుల వలే తమ జీవనంను మలచుకొనిరి. ఇస్లాం అంకిత భావం గల వీరు, ఆపై త్యాగపు మైదానంలో ఎలాంటి త్యాగాలను చేసి కాంతి ప్రదమైన స్థూపాన్ని నిర్మించారో చూద్దం రండి!.

దైవ మార్గములో ఖర్చు చేయడం ఒక గొప్ప విషయం. కాని అలా చేసి చూపుతూ అమితమైన అంకిత భావములో, త్యాగములో పోటి పడుచూ ముందు వరసలో నిలువాలనే కుతుహలంతో త్యాగాలు చేయడం వారి త్యాగానికి మెరుపులు దిద్దినట్లు అవుతుంది. ఇది పూర్తిగా ఆరంభకాలపు ఘటన. హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఒక ప్రకటనను ప్రచురింప జేయుటకు 60 రూపాయలు కావలసి వచ్చెను. వారు (అ) హ|్రజత్ మున్షి జఫర్ అహ్మద్ (ర) కపూర్తల గారితో అవసరాన్ని తెలియజేస్తూ ఇంత త్వరలో ఈ అవసరాన్ని పూర్తి చేయు శక్తి మీ కపూర్తల జమాఅత్‌కు ఉన్నదా? అని ప్రశ్నించిరి. అందుకు హ|్రజత్ మున్షి (ర) గారు ఉన్నదని సమాధానం ఇచ్చి, వెంటనే తమ ఇంటికి వెళ్ళి తమ శ్రీమతి అనుమతితో ఆమె బంగారు ఆభరణమును విక్రయించి ఆదేశించిన డబ్బును వారు (ర) హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సేవలో అందించిరి. కొన్ని రోజుల తరువాత మున్షి అరోడే ఖాన్ (ర) గారు హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలుసుకొనుటకు ఖాదియాన్ వచ్చిరి. ఆ సమయంలో మీరు అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం చేసినందకు మీ జమాఅత్ సభ్యులందరికి కృతజ్ఞతలు అని హుజూర్ (అ) వారికి తెల్పిరి. తద్వారా మున్షి జఫర్ అహ్మద్ గారు ఇంత వరకు ఈ విషయాన్ని జమాఅత్ సభ్యులకు తెలియపర్చలేదనే రహస్యం బహిర్గతమైనది. ఎంతటి అంకిత భావం, ఎంతటి స్వచ్ఛత ఈ సంఘటనలో మనకు కనిపిస్తుంది.

ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. హ|్రజత్ మున్షి ఆరోడే ఖాన్ (ర) గారికి దైవ మార్గములో ఖర్చు చేయు ఇంతటి అరుదైన అవకాశమును కొల్పోయేటట్లు చేసినందుకు చాలా కాలం వరకు హ|్రజత్ మున్షి జఫర్ అహ్మద్ ఖాన్ (ర) గారిని ఈర్షించుకోసాగిరి. పుణ్యమంతయు ఒక్కడే పొందినాడు, అందులో మమ్ము ఎందుకు భాగసామ్ములను చేయలేదు అనునది వారి ఈర్షకు కారణం.

(అస్సహాబే అహ్మద్ సంపుటి 6, పుట 72)

హ|్రజత్ అబూబకర్ మరియు హ|్రజత్ ఉమర్ రజియల్లాహు అనుహుమాల కథనములను మీరు ఇప్పుడే (గత సంచికలో) చదివినారు. ఆ కథనాలతో నేటి ఈ కాలములో హ|్రజత్ మియాం షాది ఖాన్ గారు గుర్తుకు వస్తున్నారు. వీరు సయాల్కోట్‌లో వంటచెరుకు అమ్ముకొని జీవనం గడిపేవారు. ఎంతో పటిష్ట విశ్వాసులు. నిరుపేద అయినను, విశాల హృదయం గలవారు. వీరి అంకిత భావం ఎలా ఉండెననగా, ఒకసారి వారు తమ ఇంటి సామానులను విక్రయించి, ముందుగా 150 రూపాయలను ఆ తరువాత 200 ల రూపాయలను హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిదికి పంపించిరి. ఆ కాలము దృష్ట్య ఇది ఎంతో గొప్ప త్యాగం. ఒక సమావేశంలో హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంతోషంను వ్యక్త పరుస్తూ వారిని గూర్చి ఇలా తెల్పిరి. మియాం షాది ఖాన్ తన సర్వస్వంను అర్పించెను. " వాస్తవానికి వారు హ|్రజత్ అబూబకర్ రజియల్లాహ్ అనుహ్ చేసిన త్యాగాన్ని చేసి చూపిరి."

(మజ్ముఅ ఇష్తిహారాత్, సంపుటి 3, పుట 315).

మియాం షాదిఖాన్ గారు ఈ విషయమును ఆలకించి నేరుగా ఇంటికి వెళ్ళిరి, నలువైపుల ఇంటిని పరీక్షించి చూసిరి. గృహము మొత్తము ఖాళిగా కనిపించింది. కేవలం కొన్ని మంచాలు మాత్రమే కనిపించాయి. , వెంటనే వాటిని కూడ విక్రయించి వచ్చిన ధనమును హుజూర్ పాదాల చెంతకు చేర్చి హుజూర్ (అ) గారి నోటి నుండి వెళ్లిన ఒక్కొక్క పదమును పూర్తి చేసి చూపిరి. మరల అల్లాహ్ తాలా ఆ అభిమానికి ఏ విధముగా అనుగ్రహించాడో చూడండి. వారు పరమపదించిన తరువాత బహిస్తి మఖ్బరాలో హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమాధికి కొన్ని గజాల దూరంలోనే వారిని సమాధి చేసిరి. ఆ తరువాత నాలుగోడల పవిత్ర స్థలంలో వారి సమాధి కూడ చేర్చబడింది.

దైవమార్గములో ఖర్చు చేయు భాగ్యం మానవునికి దేవునిపై నమ్మకం ఏర్పడినప్పుడే కల్గుతుంది. ఈ విషయంలో హ|్రజత్ సూఫి అహ్మద్ జాన్ (ర) లుధియాన్వి గారి ఆదర్శవంతమైన ఉదాహరణను గుర్తుంచుకోవలెను. వారి పుత్రరత్నం హ|్రజత్ సాహెబ్జాదా పీర్ ఇఫ్తికార్ అహ్మద్ (ర) ఇలా తెల్పిరి: మా ఇంట్లో ఎలాంటి ఖర్చు ఉండేది కాదు. మా తండ్రిగారు మా తల్లిగారిని ఇలా ప్రశ్నించిరి. పిండి ఉన్నదా? లేదని సమాధానం వచ్చినది. డబ్బులు ఉన్నవా? లేవని సమాధానం వచ్చింది. వంట చెరుకు ఉన్నదా? అందుకు కూడ పై సమాధానమే వచ్చింది. జేబులో చేయిపెట్టి చూడగా రెండు రూపాయలు దొరికినవి, మరల ఇట్లనిరి. వీటితో ఇన్ని అవసరాలు పూర్తికావు. కావున నేను ఈ రెండు రూపాయలతో వ్యాపారం చేయుదునని చెప్పి, ఆ రెండు రూపాయలను ఒక పేదవానికి ఇచ్చి, తాను నమాజ్ సల్పుటకు మస్జిద్‌కు వెళ్ళిరి. దారిలో అల్లాహ్ తాలా 10 రూపాయలు వారికి పంపెను. తిరిగి వచ్చి ఇట్లనిరి: తీసుకో నేను వ్యాపారం చేసాను. ఇప్పుడు సరుకులన్నింటిని తీసుకరమ్ము. దైవ మార్గములో ఖర్చు చేయడం వలన ధనంలో తరుగుదల ఏర్పడదు, వృద్ధి చెందును. (ఇనఅమాతే ఖుదావంద్ కరీం పుట 221–222, రచయిత,

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 01 OCT 2020 Issue No. 40.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

హ్రజత్ సాహెబ్జాదా పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్ (ర) లుధ్యాన్వి గారు) ధర్మ మార్గములో ధన త్యాగము చేయు ఒక అద్భుత, వైభవోపేతమైన ఉదాహరణను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుడు హ్రజత్ చౌధ్రి ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ (ర) గారిది గలదు. లండన్ మిషన్ హౌజ్‌లో 60 దశాబ్ద కాలంలో ఒక ప్రణాళికను రూపొందించడం జరిగింది. జమాఅత్ అహ్మదియ్య బ్రిటన్ యొక్క కేంద్రంలో ఉన్నటువంటి రెండు పురాతన కట్టడాలను కూలగొట్టివాటిలో ఒక పెద్ద ప్రాగంణమును, కార్యలయములను, రెండు పెద్ద నివాస స్థావరాలను, ఒక చిన్న నివాస స్థావరమును నిర్మించాలని నిర్ణయించిరి. ఆ నిర్మాణంనకు కావలసిన డబ్బు ఒక లక్ష పౌండ్ ఆ సమయంలో జమాఅత్ వద్ద లేకుండెను. జమాఅత్ అవసరం కోసం బ్యాంక్‌లో ఋణం తీసుకోవడం కూడ జమాఅత్ నిబంధనలకు విరుద్ధం.

ఎంత ఆలోచించిన, ఎలాంటి నిర్ణయాలు తీసుకుందామనుకున్నా ఎలాంటి మార్గము కనబడడం లేదు. చివరికి చౌధ్రి గారితో మీరు ఇంత మొత్తంను సమకూర్చగలరా? తరువాత కాలంలో కొద్ది కొద్దిగా చెల్లించెదమని విన్నవించుకోగా, అందుకు వారు సమ్మతం తెల్పిరి. పవిత్ర ఖుర్ఆన్ బోధనల అనుసారం ఈ ప్రక్రియ కోసం ఒక నిబంధనను ఏర్పాటు చేయడం జరిగింది. చౌధ్రి గారు జమాఅత్ అవసరాల కోసం ఒక లక్ష పౌండ్‌లను చెల్లించెదరు. జమాఅత్ బాధ్యతగా ఒక నిర్ణయిత సమయంలో ఆ ధనమును తిరిగి ఇచ్చివేయును అనునది ఆ నిబంధన సారాంశం. ఒక రోజు సాయంత్రం వ్రాయించబడిన నిబంధనను చౌధ్రి గారి ఇవ్వడం జరిగింది. అందుకు చౌధ్రి గారు నేను నిబంధనలను క్షుణ్ణముగా చదివిన తరువాత సంతకం చేసి ఉదయం ఇచ్చెదనని వారికి తెల్పిరి.

మరుసటి రోజు ఉదయం చౌధ్రి గారు ఇలా తెల్పిరి. నేను ఈ విషయంపై ఎంతో ఆలోచించగా, ఎంతో విశ్వాసంతో పరిశీలించగా, నా మనస్సు నాతో ఓ జఫరుల్లాహ్ ఖాన్ ! నేడు నీవు ఉన్న ఈ స్థాయి జమాఅత్ అహ్మదియ్య పెట్టిన భిక్ష, నీవు సాదించినందతయు కేవలం ఈ జమాఅత్ శుభముల ప్రతిఫలమే. అలాంటి ఈ ఉపకార జమాఅత్‌కే నీవు ధనమును అప్పుగా ఇస్తున్నావా? అన్ని క్షోభించింది. ఈ విషయంలో నా మనస్సు నన్ను హీనుడిని చేసింది. నా ఆలోచనల పట్ల నేను సిగ్గుతో తల దించుకున్నాను. చాలా అధికముగా ప్రాయశ్చిత్తం చేసుకున్నాను. మీరు అడిగిన డబ్బును అప్పుగా కాకుండా కృతజ్ఞత పూర్వకముగా జమాఅత్‌కు అందించాలని నేను ఆ సమయంలోనే నిశ్చయించుకున్నాను. ఈ విషయంను తెల్పుచూ వారు నిబంధనలతో కూడిన పత్రంను చింపివేసిరి. ఆ సమయంలోనే ఒక లక్ష పౌండ్ల చెక్‌ను జమాఅత్‌కు అందించడం జరిగింది. ఆపై ఈ విషయాన్ని కేవలం ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ (ర) గారికి తప్ప నా జీవితంలో మరెవ్వరికి తెలియకూడదని వేడుకొనిరి. త్యాగం, అంకితం, స్వచ్ఛతలలో ఎంతో ఉత్తమ నిదర్శనంను స్థాపించారు.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులలో ధన త్యాగం చేయు స్ఫూర్తి ఎంతగా అలవర్చుకున్నదనగా, అవి నూతన ఉదాహరణలను కూడ నెలకొల్పడం జరిగింది. అమితమైన త్యాగస్ఫూర్తి గల ఒక చిన్న ఉదాహరణను మీ ముందు ప్రస్తావించెదను.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుడు సాయిన్ దీవాన్ షా గారు (ర) తాను పదే పదే ఖాదియాన్ వచ్చుటకు గల కారణాన్ని వివరిస్తూ ఇలా తెల్పిరి: "నేను పేదవాడిని, చందా చెల్లించు స్థోమత లేదు. అందుకే నా తలపై గల చందా హక్కును తీర్చుకొనుటకు ఖాదియాన్ అతిథి గృహంలో ఉన్న మంచాలకు అల్లికలు చేయుటకు నేనే ఖాదియాన్ వస్తుంటాను. " (అస్‌హాబ్ అహ్మద్ సంపుటి 13, పుట 9)

ధనము ఉన్నప్పుడు కోరికలను, అవసరాలను త్యజించి దైవ మార్గంలో ఖర్చు చేయడమనేది నిశ్చయముగా ధైర్యంతో కూడిన పని. ఘనమైన పుణ్యఫలముకు అర్హున్ని చేయును. కాని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ దైవమార్గంలో ఖర్చు చేయడం, ఆపై తనవద్ద నున్నందతయు సమర్పించడం నిశ్చయముగా సహనం, త్యాగానికి అతి పెద్ద ప్రతీక. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక అనుచరుడి ఘటనను మీకు తెలిపెదను. వారినే కలిసే అదృష్టం ఈ దీనుడికి లభించింది. హ్రజత్ బాబ్ ఫకీర్ అలి (ర) గారు అమృతసర్‌లో ఉండేవారు. హుజూర్ గారి నుండి చందా సేకరించువారు వచ్చిరి. నగదు రూపంలో ధనం ఇంట్లో లేకుండెను. ఆ సమయంలో వారి వద్ద సుమారు అరకిలో పిండి ఉన్నది. వారు ఆ పిండినే చందాగా చెల్లించిరి. ఆ రాత్రి వారు, వారి కుటుంబ సభ్యులు అందరు ఆకలితోనే నిద్రించిరి. (అల్ ఫజల్ 18 జనవరి, 1977)

ధన త్యాగం చేయువారి ప్రామాణికం వారు చెల్లించే ధనముతో కాకుండా వారి స్వచ్ఛత, అభిమానం, సంకల్పంతో చేయు త్యాగంపై ఆధారపడి ఉండును. క్రీ॥శే॥హ్రజత్ మిర్జా డాక్టర్ అబ్దుల్ హఖ్ గారు అడ్వకేట్ సర్గోదా గారు ఒక అహ్మది మహిళకు చెందిన ఘటనను పదే పదే వినిపించేవారు. పట్టణంలో ఆ మహిళ పని మురికి కాలువను శుభ్రం చేయువారికి మంచినీళ్ళు త్రాగించడం. అందుకు ఆమెకు ప్రతి నెల 32 రూపాయలు జీతం లభించేది. అందులో ఆ మహిళ 20 రూపాయలను క్రమం తప్పకుండా చందాగా చెల్లించేవారు. కేవలం 12 రూపాయలతో తమ ఇంటిని కొనసాగించేవారు. త్యాగపూరితమైన ఈ ప్రామాణికం ఎంతో ఈర్షను పెంచునది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. అనేకులకు ఇదొక గుణపాఠం కూడ.

ఖాదియాన్‌లో గల ఒక దర్వేష్ యొక్క అభిమానపు త్యాగస్ఫూర్తిని చూసినచో హృదయం చలించును. శంషోద్దీన్ (ర) గారు శారీరపరంగా వికలాంగులు. ఒక చిన్నపాటి గుడిసెలో రోజంతయు పడి ఉండేవారు. 1905వ సం॥లొ వసియ్యత్ వ్యవస్థ ప్రారంభమైనది. వీరు 1919 లో ఆ వ్యవస్థలో చేరిరి. వారు చూడడానికి వికలాంగులే అయినను, హృదయ పరంగా ఎంతో స్వయంభువులు. వారి అంకిత భావంను చూడండి. 1901 నుండి చందా వసియ్యత్ చెల్లించడం ప్రారంభించిరి. కేవలం వారు తమ జీవితపు చందానే గాకా తరువాత కాలపు చందాను కూడ చెల్లించిరి. వీరు 1990 వరకు గల చందా వసియ్యత్‌ను చెల్లించిరి. వాస్తవానికి వారు 1950లోనే పరమపదించిరి. ఒక రకముగా చూసినచో వారు తమ ఆచరణల ద్వారా నేను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ కాలంలోని అహ్మదీయులలో చేరినచో ఎంత బాగుండును, అదే విధముగా నేను 1990 వరకు జీవించి ఇస్లాంకు సేవ చేసినచో ఎంత బాగుండునో అని వారి త్యాగస్ఫూర్తిని తెల్పిరి. ఈ త్యాగస్ఫూర్తి ఒక వికలాంగుడిది. ఎటు కదలలేని స్థితి వారిది. ప్రక్కకు కూడ తిరుగలేని స్థితి వారిది. పలకడం కూడ సరిగా రాదు వారికి. కాని వారి హృదయం ఎంతటి త్యాగస్ఫూర్తితో నిండి ఉన్నదో చూడండి. (తరువాత సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz